దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 42 | ది.19-4-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-

# రేపటి నుంచి రేవంత్ జిల్లాల పర్యటన..

- సాయంత్రం కేరళ నుంచి హైదరాబాద్ చేరుకోనున్న రేవంత్
- వయనాడ్ లో రాహుల్ తరపున రేవంత్ ప్రచారం
- రేపు వంశీచంద్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రేపటి నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు. కేరళ ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెండు రోజుల పాటు ఆ రాష్ట్రంలో పర్యటించారు. ఈ సాయంత్రం ఆయన హైదరాబాద్ కు చేరుకోనున్నారు. రేపు మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో ఆయన పాల్గొంటారు. కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడతారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. 20న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 20వ తేదీ సాయంత్రం కర్ణాటక ప్రచారంలో పాల్గొంటారు. 21న భువనగిరిలో చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొంటారు. 22 ఉదయం ఆదిలాబాద్ సభ, 23న నాగర్ కర్నూల్ లో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారు. 24 ఉదయం జహీరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో ప్రసంగిస్తారు. మరోవైపు కేరళ పర్యటనలో వయనాడ్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీకి మద్దతుగా రేవంత్ ప్రచారాన్ని నిర్వహించారు. కాబోయే ప్రధాని రాహుల్ అని రేవంత్ జోస్యం చెప్పారు.

# ఈ నెల 13న విజయవాడలో సీఎం జగన్ పై రాయితో దాడి

- ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు
- నేడు విజయవాడ కోర్టులో ముగిసిన వాదనలు





**విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఏపీ సీఎం జగన్ పై ఈ నెల 13న విజయవాడలో రాయితో దాడి జరగడం తెలిసిందే. ఈ కేసులో నిందితుడ్ని విజయవాడ పోలీసులు నేడు కోర్టులో హాజరుపరిచారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి మైనర్ అని నిందితుడి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. పోలీసులు పేర్కొన్న పుట్టినతేదీ వివరాలకు, అతడి ఆధార్ కార్డులో ఉన్న తేదీకి తేడా ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడి ఆధార్ కార్డులోని పుట్టినతేదీని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడు నేర చరిత్ర కలిగిన వ్యక్తి కాదని సదరు న్యాయవాది స్పష్టం చేశారు. రాయి విసిరితే హత్యాయత్నం కేసు పెట్టారని కోర్టుకు విన్నవించారు. పోలీసులు ఐపీసీ 307 సెక్షన్ తో హత్యాయత్నం కేసు నమోదు చేశారని, 307 సెక్షన్ ఈ కేసుకు వర్తించదని వివరించారు. పోలీసుల తరపు న్యాయవాది స్పందిస్తూ... నిందితుడు దురుద్దేశపూర్వకంగానే రాయితో దాడి చేశాడని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో హత్యాయత్నం సెక్షన్ వర్తిస్తుందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతానికి విజయవాడ కోర్టులో ఇరువర్గాల వాదనలు ముగిశాయి. మరోవైపు, సీఎం జగన్ పై రాయి దాడి కేసులో పలువురు అనుమానితుల బంధువులు విజయవాడ కోర్టులో సెర్చ్ పిటిషన్ దాఖలు చేశారు. తమ పిల్లల ఆచూకీ తెలపాలంటూ వారు పిటిషన్ లో విజ్ఞప్తి చేశారు. అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ లో తమ పిల్లలను ఉంచినట్టు తెలుస్తోందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్ ను విచారించిన న్యాయస్థానం సెర్చ్ వారెంట్ జారీ చేసింది. సెర్చ్ వారెంట్ మేరకు అడ్వొకేట్ కమిషనర్ నగరంలోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లనున్నారు. పోలీస్ స్టేషన్ లో అనుమానితులు ఉన్నారో, లేదో పరిశీలించనున్నారు.

**సీఎం జగన్ పై రాయి దాడి కేసు నిందితుడికి 14 రోజుల రిమాండ్**

ఈ నెల 13న విజయవాడలో సీఎం జగన్ పై రాయి దాడి జరిగింది. ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. నిందితుడ్ని ఇవాళ విజయవాడ కోర్టులో హాజరుపర్చగా... న్యాయమూర్తి నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. మే 2 వరకు అతడికి రిమాండ్ విధిస్తున్నట్టు విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పేర్కొన్నారు. కాగా, నిందితుడి పుట్టినతేదీపై కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. ఆధార్ కార్డు ప్రకారం అతడు మైనర్ అని నిందితుడి తరపు న్యాయవాది వాదించారు. అయితే, తాము మున్సిపల్ శాఖ ఇచ్చిన పుట్టినతేదీ ధృవపత్రాన్ని పరిగణనలోకి తీసుకుంటామని కోర్టు స్పష్టం చేసింది.

# ఎన్నికల ప్రచారం కోసం మరోసారి ఏపీకి వస్తున్న ప్రధాని మోదీ

- ఇటీవల చిలకలూరిపేట సభకు హాజరైన ప్రధాని మోదీ
- ఏపీలో మే 13న ఎన్నికలు
- ప్రచారం ముమ్మరం చేయాలని కూటమి నిర్ణయం
- 4 సభల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ... చంద్రబాబు, పవన్ కూడా హాజరు
- ఒకట్రెండు రోజుల్లో మోదీ పర్యటన షెడ్యూల్ ఖరారు



**విజయవాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కూటమి కట్టిన నేపథ్యంలో, ఇప్పటికే ఓసారి ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ... త్వరలో మరోసారి రాష్ట్రానికి రానున్నారు. ఎన్డీయే కూటమి తరఫున ఏపీలో 4 బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ప్రధాని మోదీ అనకాపల్లి, రాజమండ్రి, కడప లేదా రాజంపేట, మరో ప్రాంతంలో నిర్వహించే సభల్లో పాల్గొననున్నారు. ఈ సభల్లో ప్రధాని మోదీతో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ కూడా పాల్గొననున్నారు. ప్రధాని రాష్ట్రానికి వచ్చే లోపు వీలైనన్ని సభలతో ఉమ్మడి ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నెల 24న రాయలసీమలో చంద్రబాబు, పవన్ ఉమ్మడి ప్రచారం నిర్వహించనున్నారు. రాజంపేట, రైల్వే కోడూరులో నిర్వహించే ప్రజాగళం, వారాహి విజయభేరి సభల్లో పాల్గొంటారు. రేపు (ఏప్రిల్ 19) ఆలూరు, రాయదుర్గం నియోజకవర్గాల్లో చంద్రబాబు ప్రజాగళం సభలు జరపనున్నారు. ఈ నెల 20న గూడూరు, సర్వేపల్లి, సత్యవేడులో చంద్రబాబు పర్యటించనున్నారు. దేశంలో నాలుగో విడత ఎన్నికల కోసం నేడు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. నాలుగో విడతలో భాగంగా ఏపీలో మే 13న ఒకే రోజున అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో ఎన్నికలకు కొన్ని వారాల సమయం మాత్రమే ఉండడంతో ప్రచారం ముమ్మరం చేయాలని కూటమి భావిస్తోంది. అందుకే ప్రధాని మోదీని రాష్ట్రానికి రప్పిస్తున్నారు. మోదీ సభల షెడ్యూల్ ఒకట్రెండు రోజుల్లో ఖరారు చేయనున్నారు.

# రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలి: కేంద్రమంత్రి అమిత్ షా

- బీజేపీ 150 కంటే తక్కువ సీట్లలో గెలుస్తుందన్న రాహుల్ గాంధీకి కేంద్రమంత్రి కౌంటర్
- ఈవీఎంలపై కాంగ్రెస్ ఆరోపణలు చేయడం మీద స్పందించిన అమిత్ షా
- తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో ఈవీఎంల ద్వారానే గెలిచారని గుర్తు చేసిన కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తర ప్రదేశ్‌లోని అమేథి నుంచి పోటీ చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సూచించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమయంలో 'ఇండియాటుడే'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... అమేథి నుంచి ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. కానీ ఈ విషయం ప్రజలకు, మీడియాకు అర్థమైందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 150 కంటే తక్కువ సీట్లు గెలుచుకుంటుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. 'మొదట లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నాను' అని అమిత్ షా సమాధానం ఇచ్చారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో అమేథిలో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ 55వేల పైచిలుకు మెజార్టీతో ఓడిపోయారు. ఇప్పటికే స్మృతి ఇరానీ నామినేషన్ దాఖలు చేశారు. కానీ కాంగ్రెస్ ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నుంచి మరోసారి పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమేథి నుంచి పోటీ చేయాలని బీజేపీ నేతలు ఎద్దేవా చేస్తున్నారు.

**తెలంగాణ, రాజస్థాన్‌లలో ఈవీఎంల ద్వారానే గెలిచారు కదా..** ఈవీఎంలు సరిగ్గా ఉంటే బీజేపీ 180 సీట్ల మార్కును దాటదని ప్రియాంక గాంధీ చేసిన ఆరోపణలపై కూడా అమిత్ షా స్పందించారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు ఈవీఎంలను దుర్వినియోగం చేశారని చెప్పడం గెలిచినప్పుడు వాటిని సరిగ్గా పని చేస్తున్నాయని చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని చురక అంటించారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈవీఎంల ద్వారానే గెలిచింది కదా? అని ప్రశ్నించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై అమిత్ షా మండిపడ్డారు. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో మహిళలు, గ్రామస్థులు సురక్షితంగా లేరన్నారు. అందుకు సందేశ్‌ఖాలీ నిదర్శనమన్నారు.

# ఏపీలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్: సీఈవో

- దేశంలో నాలుగో విడత ఎన్నికలకు నేడు నోటిఫికేషన్ విడుదల
- మీడియా సమావేశం నిర్వహించిన సీఈవో
- ఏపీలో మే 13న పోలింగ్
- ఆరు నియోజకవర్గాల మినహా, అన్ని చోట్లా సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- 3 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్
- మరో 3 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకే పోలింగ్





**అమరావతి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** దేశంలో నాలుగో విడత ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. ఇవాళ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మే 13న పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. ఆరు అసెంబ్లీ స్థానాల్లో తప్ప మిగతా అన్ని చోట్ల ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు... పాలకొండ, కురుపాం, సాలూరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ముఖేశ్ కుమార్ మీనా వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ముగ్గురు ఎన్నికల పర్యవేక్షకుల నియామకం జరిగిందని వెల్లడించారు. ఈ నెల 22 వరకు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. 85 ఏళ్లకు పైబడినవారికి, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఫారాలు ఇస్తామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ కు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 67 వేల మంది సర్వీస్ ఓటర్లకు మాత్రమే బై పోస్ట్ ఓటింగ్ అవకాశం ఉంటుందని అన్నారు. సర్వీస్ ఓటర్లకు మే 5 నుంచి 10వ తేదీ వరకు ఓటింగ్ కు అవకాశం ఉంటుందని వివరించారు. మే 10 నాటికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తవుతుందని ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఏపీలో పోలింగ్ విధుల కోసం 3.3 లక్షల మంది సిబ్బందిని నియమిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి 300 కంపెనీల భద్రతా బలగాలు వస్తాయని, భద్రతా బలగాలతో కలుపుకుని మొత్తం 5.26 లక్షల మంది పోలింగ్ విధుల్లో ఉంటారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో రెండు కెమెరాల పర్యవేక్షణ విధానం అమలు చేస్తామని మీనా చెప్పారు.

# కవిత అరెస్ట్‌పై స్పందించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

- కవిత అరెస్ట్ ముమ్మాటికి అక్రమమేనని వ్యాఖ్య
- మద్యం పాలసీ కుంభకోణంలో ఎలాంటి ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారని విమర్శ
- బీఎల్ సంతోష్ తమ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారని ఆరోపణ
- బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి నోటీసులు పంపించామన్న కేసీఆర్
- అందుకే కవితను మద్యం కేసులో కుట్రపూరితంగా ఇరికించారని ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌పై ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తొలిసారిగా స్పందించారు. కవిత అరెస్ట్ ముమ్మాటికి అక్రమమే అన్నారు. మద్యం పాలసీ కుంభకోణంలో ఎలాంటి ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారని విమర్శించారు. బీఎల్ సంతోష్ తమ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. దీంతో తాము బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి నోటీసులు పంపించామన్నారు. అందుకే కవితను మద్యం కేసులో కుట్రపూరితంగా ఇరికించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. తాము అప్పుడు బీఎల్ సంతోష్‌కు నోటీసులు జారీ చేశామని, పోలీసులు బీజేపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే దుర్మార్గుడైన ప్రధాని నరేంద్ర మోదీ... బీఆర్ఎస్‌పై కక్ష కట్టారన్నారు. కవితపై ఎలాంటి కేసు లేదు... కక్ష కట్టి అరెస్ట్ చేశారని విమర్శించారు. అందుకే కవితను కుట్రపూరితంగా మనీలాండరింగ్ కేసులో ఇరికించారన్నారు.

# పిఠాపురంలో పవన్ కల్యాణ్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు

**పిఠాపురం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** జనసేనాని పవన్ కల్యాణ్ ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండడం తెలిసిందే. రాష్ట్రంలో ఇవాళ నామినేషన్ల పర్వానికి తెరలేచిన నేపథ్యంలో, పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 23న పవన్ కల్యాణ్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. పిఠాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి పవన్ కల్యాణ్ స్వయంగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తారని జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది. అదే రోజు సాయంత్రం కాకినాడ జిల్లా ఉప్పాడలో జరిగే బహిరంగ సభకు జనసేనాని హాజరవుతారని వివరించింది.




# ఒక్క సారి అవకాశం ఇవ్వండి.. మీ వాడిగా తోడై ఉంటా - రామచంద్ర యాదవ్

- ఒక్క సారి అవకాశం ఇవ్వండి.. మీ వాడిగా తోడై ఉంటా - రామచంద్ర యాదవ్
- మంగళగిరిలో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్



**మంగళగిరి, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** వినూత్నంగా ఎడ్లబండిపై ర్యాలీగా తరలివచ్చి ఒక్క సారి అవకాశం కల్పిస్తే మీ వాడిపై మీ తోడై ఉంటానని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వడంతో పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజధాని ప్రాంతంలోని మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా రామచంద్ర యాదవ్ ఇవేళ నామినేషన్ దాఖలు చేశారు. వినూత్నంగా ఎడ్ల బండిపై ర్యాలీగా రిజర్నింగ్ అధికారి కార్యాలయం వద్దకు తరలివచ్చిన రామచంద్ర యాదవ్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. రామచంద్ర యాదవ్ తన సొంత నియోజకవర్గం పుంగనూరుతో పాటు మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు ఇంతకు ముందే ప్రకటించారు. రాజధాని పరిరక్షణ కోసం మంగళగిరి నుండి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతున్నా రాష్ట్రానికి రాజధాని లేకుండా పాలకులు చేశారని విమర్శించారు. ఈ నెల 25వ తేదీన పుంగనూరులో రామచంద్ర యాదవ్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచంద్ర యాదవ్ నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. దారి పొడవునా ఆయనకు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది ఆశీర్వదించారు. పలు కూడళ్లలో అభిమానులు గజమాలతో సత్కరించారు. రాష్ట్రంలో భ్రష్టుపట్టిన రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా పార్టీ స్థాపించినట్లు ఆయన చెప్పారు. బలహీన వర్గాలకు రాజ్యాధికారం, రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రంలో రాజకీయ మార్పు అవసరమని ఆయన పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం గానీ, ప్రస్తుత వైసీపీ సర్కార్ గానీ ప్రజలకు రాష్ట్రాభివృద్ధికి చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు కూడా పాలకుల బాధితులేనని అన్నారు. పకృతి వనరులను దోచుకోవడమే పని గా రెండు పార్టీల నేతలు పెట్టుకున్నారని విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటి వరకూ ఈ వర్గాలను ప్రధాన రాజకీయ పక్షాలు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాలు చేయడం, కక్షసాధింపులు, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం చూస్తున్నామన్నారు. రాజకీయ మార్పునకు ఒక్క సారి బీసీ యువజన పార్టీకి ప్రజలు అవకాశం కల్పించాలని రామచంద్ర యాదవ్ కోరారు.

కార్నర్‌స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
ఎల్.ఐ.సి. ఆఫీస్ బిల్డింగ్, పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆటపాక - కైకలూరు
బాయ్స్ & గర్ల్స్ కు హాస్టల్ సౌకర్యం కలదు.
అడ్మిషన్లు జరుగుచున్నవి
100%ఉద్యోగ అవకాశాలు గల ఒకేషనల్ కోర్సులు
విద్యార్హత : 10th పాస్ లేదా ఇంటర్ ఫెయిల్ కోర్సు కాలవ్యవధి 2 సంవత్సరములు
మా విద్యార్థుల సాధించిన ఘనవిజయాలు..
2 MLT :
P. Sravanthi - 881
V. Santhosh - 859
P. Swaroopa - 835
2 MPHW :
G. Holy Rani - 932
G. Reshma - 931
B. Neelima - 921
Annapurna - 917
1 MLT :
P. Jyostna Nagadevi - 465
M. Anuswetha - 450
G. Swapna - 443
1 MPHW :
G. Neha - 449
B. Anjali Deepika - 418
Sk. Karishma - 413
V. Sukanya - 411
బి.బాలాజీ
M.Sc., Bio-Chemistry, DMPHA
టి.గంగారత్నం, GNM
కె.సత్యవేణి
M.Sc., Physics
ఎస్.మేరి, GNM
మేఘన
B.Sc., computer
ప్రిన్సిపాల్
బి.లక్ష్మీనారాయణ M.A., B.Ed.
సెల్ : 8106191051

# మైలవరం లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

● తొలి నామినేషన్ వేసిన స్వతంత్ర అభ్యర్థి వల్లభనేని నాగ పవన్ కుమార్




**మైలవరం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మైలవరం లో ఎన్నికల వేడి నేడు రాజుకుంది.నాలుగో దశ ఎన్నికల కు కేంద్ర ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో, నామినేషన్ల ఘట్టం మొదలైంది.మైలవరం నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అందరికంటే మొదటి నామినేషన్ స్వతంత్ర అభ్యర్థి ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన వల్లభనేని నాగ పవన్ కుమార్ వేశారు. మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం-82 నకు సంబందించి రిటర్నింగ్ అధికారి, మైలవరం అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయము-82 నందు రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టరు డా. పి. సంపత్ కుమార్ కి గురువారం స్వతంత్ర అభ్యర్థి (ఇండిపెండెంట్) గా వల్లభనేని నాగ పవన్ కుమార్ తన నామినేషన్ దాఖలు చేశారు.ఆయన తనను బలపరిచిన సభ్యులతో కలిసి ఒక సెట్ నామినేషన్ పత్రాలను మైలవరం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి సంపత్ కుమార్ కు సమర్పించారు.

# పసుపు కండువాలు కప్పుకున్న వైసీపీ శ్రేణులు





**జి.కొండూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మండలంలోని చిన నందిగామ గ్రామానికి చెందిన కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం పసుపు కండువాలు కప్పుకున్నారు. వారికి మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కండువాలు కప్పి సాదరంగా టీడీపీ లోకి ఆహ్వానిం చారు. గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు ధనేకుల సాంబశివరావు (బుల్లిబాబు), మాజీ సర్పంచ్ ఉప్పు నాగమల్లేశ్వరరావు (నాగరాజు) ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.టీడీపీ లో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉప్పు మధు, సొసైటీ మాజీ అధ్యక్షులు వల్లూరి విఠల్ రావు,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షు లు పొన్నగంటి వెంకట సాంబశివరావు, వల్లూరు సత్య ప్రసాద్, ఉప్పు సతీష్, పొన్నగంటి బాబురావు,నక్కా నర్సింహా రావు, మునగంటి ఉమామహేశ్వరరా వు,రాయల హరి అలాగే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కమ్ 10 కుంటుంబాలు కూడా తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.

# ఎమ్మెల్యే వంశీ కి మద్దతుగా స్వచ్ఛందంగా రాజీనామాలు చేసిన వాలంటీర్లు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** పదిమందికి సాయం చేయాలన్న ఆలోచన ఎంతమందికి వచ్చినా అలా చేసే అవకాశం కొంత మందికి మాత్రమే వస్తుంది. జగనన్న ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగానే మాకందరికీ అలాంటి అవకాశమే ఇచ్చారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తూ ఎంతోమంది పెద్దలు, మేధావుల దీవెనలు పొందిన తమకు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టి దూరం చేయటం జీర్ణించుకోలేక పోతున్నాం. ఇకపై వాలంటీర్లు గా కంటే జగనన్న సైనికులుగా పనిచేసి తమకు వాలంటీర్ ఉద్యోగం ఇచ్చిన జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తామంటూ పలువురు వాలంటీర్లు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. బాపులపాడు మండలం లోని పెరికీడు గ్రామ పంచాయతీలోని 10 మంది వాలంటీర్లు గురువారం ఎం డి ఓ రత్నకుమారి కి , ఏ ఓ ప్రసాద్ కు రాజీనామా పత్రాలను సమర్పించారు. అలాగే కొత్తపల్లి గ్రామం లోని ఆరుగురు వాలంటీర్లు రాజీనామా చేశారు. ఎన్నికల కోడ్ బూచిగా చూపించి మమ్మల్ని ప్రక్కకు పెట్టటం వలన తాము పదవులకు రాజీనామా చేసి గన్నవరం ఎమ్మెల్యే వంశీ విజయానికి కృషి చేస్తామని వెల్లడించారు.

# 23 వ హనుమజ్జయంతి ఉత్సవాలకు రాట ప్రతిష్ట





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద మే నెల 27 నుండి జూన్ నెల 1 వ తేదీ వరకు ఆరు రోజులపాటు జరిగే 23 వ హనుమజ్జయంతి ఉత్సవాలకు సంబంధించి గురువారం ఉదయం దేవాలయం వెనుక భాగంలో రాటకర్రను ప్రతిష్టింపచేశారు. దేవాలయ ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామచార్యులు, శృంగారం వెంకట శేష చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి కూచిపూడి శ్రీనివాస్, గ్రామ ప్రముఖులు అప్పన కనక దుర్గా ప్రసాద్ , నెరుసు భూషణం, కొండేటి కనక దుర్గారావు, సుంకర సుభాష్ చంద్రబోస్, నండూరి సత్య వేంకటేశ్వర శర్మ, మేడేపూడి రామమోహన్ రావు, తాడి రంగారావు, మందలపు సులోచన, వడ్డి వెంకట రామారావు, నార్కేడమిల్లి కనక దుర్గా ప్రసాద్ , పాబోలు రత్నం, సాలవరపు గంగమ్మ దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్టు హాస్పిటల్స్‌లో విజయవంతంగా కాలెయ మార్పిడి



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కాకినాడ ట్రస్టు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చారిత్రాత్మక మొదటి కాలేయ మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసారు. దీని ద్వారా సంచలనాత్మక ఆరోగ్య సంరక్షణ శ్రేష్ఠత, ఆవిష్కరణల కోసం సాధించామని హాస్పిటల్ ఎమ్ డి. డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. డాక్టర్ శ్రీకాంత్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,డా.శ్రీనివాస మూర్తి , మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టులతో పాటు చెన్నైకి చెందిన ప్రముఖ వైద్య నిపుణుల బృందం నేతృత్వంలో విజయవంతంగా ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్లు చక్రవర్తి తెలిపారు. అనస్థీషియాలజీ,క్రిటికల్ కేర్ బృందం, ఓటీ సిబ్బంది,ఐసియూ సిబ్బంది చాలా జాగురుకతతో ఈ ఆపరేషన్ నిర్వహించారన్నారు.ఈ సందర్భంగా డా.రామకృష్ణ అవయవ దాత, వారి కుటుంబ సభ్యులు , ట్రాన్స్ప్లాంట్ కో-ఆర్డినేటర్ స్వాతి , నర్సింగ్ సూపరింటెండెంట్ మహాలక్ష్మి అభినందనలు తెలిపారు. ఈ విజయం మా ఆసుపత్రి సామర్థ్యాలను బలోపేతం చేయడమే కాకుండా మా హాస్పిటల్ వైద్య సంరక్షణ కోసం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు.మరొక సాఫల్యాన్ని పంచుకోవడానికి కూడా మేము గర్విస్తున్నాము. డా. గణేష్ ఆదిమూలం యూరాలజిస్టు మరియు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్‌గా, అనస్థీషియాలజిస్ట్ డా. కిషోర్ కుమార్ బృందంతో కలిసి ఈ బృహత్తర ఈ ఆపరేషన్ విజయంలో పాలు పంచుకున్నారు అని డా.చక్రవర్తి తెలిపారు. డా. సోమయాజులు నెఫ్రాలజిస్టు శస్త్రచికిత్సకు ముందు తగిన సూచనలు చేసారని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన వైద్య సేవలు తమ ట్రస్టు హాస్పిటల్ ద్వారా అందిస్తామని డా. వై.కళ్యాణ్ చక్రవర్తి,డాక్టర్ రామకృష్ణ తెలిపారు.

# వైసీపీ నుండి తెదేపాలో భారీగా చేరికలు




**కాకినాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ నియోజకవర్గం వైసీపీకి చెందిన పలువురు నాయకులు వారి అనుచరులతో కలిసి గురువారం స్థానిక జగన్నాధపురం కొండబాబు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వనమాడి కొండబాబు వీరికి పార్టీ కొండపై వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ వరిపిల్లి శివ,గత కార్పొరేషన్ ఎన్నికల్లో 17వ డివిజన్ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన అర్జిల్ల సత్యానందం,10వ డివిజన్ కి చెందిన తిరిది జగన్నాథం, 27వ డివిజన్ కి చెందిన రాజానా అప్పారావు, వాలంటరీగా పనిచేసి రాజీనామా చేసిన కోడూరి నీలిమ వారి అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనతో విసుకు చెందిన అనేక వర్గాల ప్రజలు నేడు తెలుగుదేశం పార్టీలో చేరడం జరుగుతుందని, రాబోయే తెలుగుదేశం జనసేన బిజెపి కోటను ప్రభుత్వంలో పేద ప్రజలకు అందించే సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని, రాబోయే తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి, కాకినాడ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలోని ఆదర్శ నగరంగా తీర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ జగన్ మోస పూర్తి మాయ మాటలు నమ్మి గత ఎన్నికల్లో వైసీపీకి పార్టీ అధికారం చేపట్టడానికి కృషి చేయడం జరిగితే, కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి దోపిడీయే ధ్యేయంగా పాలన సాగించి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, 17 దూల్ల సూరిబాబు, కోడూరు పెద్ద, పాణి, తదితరులు పాల్గొన్నారు.

# చాప కింద నీరులా గ్రామ వాలంటీర్లు వరుస రాజీనామాలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలలో నిత్యం ఏదో ఒక సచివాలయం పరిధిలో గ్రామ వాలంటీర్లు రాజీనామా చేయటం సంబంధిత ఎంపీడీవోకు రాజీనామా ధ్రువీకరణ పత్రాలు అందచేయడం పరిపాటిగా జరుగుతుంది. గురువారం ఉదయం స్థానిక మండల కేంద్రంలో రెండవ సచివాలయ పరిధిలోని ముగ్గురు వాలంటీర్లు రాజీనామా చేశారన్న వార్త దావానంలా వ్యాపించింది. వాస్తవానికి తాము వస్తే 10000 ఇస్తాము ఇది ఉగాది కానుక అని ప్రతిపక్ష నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్షంగా క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన బహిరంగంగా వాగ్దానం జరిగింది. మరోవైపు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రథసారథి వైయస్ జగన్మోహన రెడ్డి నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా తాను ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి రోజున మొట్టమొదటి సంతకం గ్రామ వాలంటీర్ల పోస్టుల విషయమేనని చెప్పటం సర్వత్రా తెలిసిందే. ఏది ఎలా ఉన్న రాజీనామాల పర్వం ఆంజనేయుని తోక లంకా దహనం సమయంలో పెరిగిపోయినట్లు దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్ళటం గ్రామ వాలంటీర్ల ఆలోచనలు వాళ్ల మదిలో ఏమున్నది నిన్న మొన్నటి వరకు వాలంటీర్లు అంటే పడని ప్రతిపక్షం ఈనాడు సన్నాయి నొక్కులు నొక్కటం మళ్లీ మీరే గ్రామ వాలంటీర్లుగా ముందుకు వెళ్లదురుగాని అని చెప్పటం ఎంత భరోసా ఇచ్చిన వాలంటీర్లు మాత్రం రాజీనామాలు వైపే అడుగులు వేయటం మిలియన్ డాలర్ ల ప్రశ్నలు గా ఉన్నట్లు పలువురు అనుకుంటున్నారు. రాబోయే ఎన్నికల సంఘం లో ఐదు సంవత్సరాల గా ప్రజల నాడి ప్రత్యక్షంగా పట్టి చూసిన వాలంటరీ సోదర సోదరీమణులు నెలవారీ వచ్చే గౌరవ వేతనం 5000 రూపాయలు పోవడంతో ఏ గట్టున ఎవరు ఉంటారు అనేది తెలియవలసి ఉన్నదని రాజకీయ మేధావులు అంటున్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం

● మైలవరం లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వసంత ధీమాంత్ సాయి









**మైలవరం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** తండ్రి గెలుపు కోసం తనయుడు కొంత భారాన్ని భుజాన చేసుకున్నాడు. మైలవరం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తనయుడు వసంత ధీమంత్ సాయి గురువారం మైలవరం పట్టణంలోని దేవుడు చెరువు నందు తెదేపా నాయకు లు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆరు గ్యారెంటీ పథకాలు (సూపర్ సిక్స్ పథకాలు )తో కూడిన కరపత్రాలను అందజేశారు.ధీమంత్ సాయి కి ఎన్నికల ప్రచారం కొత్త అయినప్పటికీ ఎండను సైతం లెక్క చేయక ప్రజల్లోకి చొచ్చుకుపోతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. మైలవరం నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాడుతున్న తన తండ్రి వసంత వెంక ట కృష్ణ ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.మరోవైపు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సతీమణి వసంత శిరీష జి.కొండూరు గ్రామంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ స్వతంత్ర అభ్యర్థిగా పితాని నామినేషన్






**కాకినాడ రూరల్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. తదనంతరం నామినేషన్ల ప్రక్రియ చేపట్టారు. నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మొదటిరోజు కాకినాడ రూరల్ నియోజకవర్గం నందు స్వతంత్ర అభ్యర్థిగా డాక్టర్. పితాని అన్నవరం ఒక సెట్టు నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు. బి. విజయ ప్రసాద్. వాసిరెడ్డి రామకోటేశ్వరరావు. తదితర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



**అమలాపురం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** వేసవి దాహర్తి తీర్చేందుకు ప్రముఖ వస్త్ర సంస్థ అమలాపురం జి వి మాల్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ చలివేంద్రాన్ని ఆ సంస్థ బిల్డింగ్ యజమాని మండేల నాగ వెంకట ప్రసాద్ (బాబి) ప్రారంభించారు. వేసవి తాపం తగ్గేవరకు అందరికి చల్లటి మజ్జిగ అందిస్తామని జి వి మాల్ మేనేజర్ పూర్ణ తెలిపారు

# అల్లూరు వాలంటీర్లు 32 మంది రాజీనామా



**వీరులపాడు మండలం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మండలంలోని అల్లూరు గ్రామంలో మూకుమ్మడిగా 32 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శివ పార్వతికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేస్తున్న మాపై అనేక అపవాదులు మోయవలసి వస్తున్న కారణంగా రాజీనామా చేశామని అన్నారు.

# పంతం నానాజీ సమక్షంలో వైసీపీ జనసేన పార్టీలో చేరికలు



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రమణయ్య పేట గ్రామ పంచాయితీ వైసీపీ పార్టీ 14వ వార్డు మెంబరు చంటి రెడ్డి వారి ముఖ్య అనుచరులతో ఆ పార్టీకి రాజీనామాలు చేసి సుమారు 100 మంది పెద్దలు, యువకులు, మహిళలు నేడు గంగరాజు నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టీడీపి, బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) సమక్షంలో జనసేనలో చేరారు వారందరికీ నానాజీ జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# చేనేత కాలంకారీ సమస్యలపై చంద్రబాబు కు బొడ్డు వేణు గోపాలరావు వినతిపత్రం



**పెడన,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ప్రసిద్ధి చెందిన కలంకారీ చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై బొడ్డు వేణుగోపాలరావు టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు కు మెమోరాండం అందజేశారు.కార్మికులు పడుతున్న కష్టాలు గూర్చి రాబోవు కాలంలో కలంకారీ చేనేత పరిశ్రమకు కావలిసిన అవసరాలు అభివృద్ధి గూర్చి టీడీపీ అధినేత నారా చంద్రబాబు కు వివరించారు. ప్రజాగళం కార్యక్రమం కుచంద్రబాబు పెడన వచ్చారు.ఈసందర్భంగా హెలీపాడ్ వద్ద రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డు పద్మజకుమారి కలసి వినతిపత్రం అందజేశారు.అనంతరం బస్టాండ్ సెంటర్ లో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు ఈ ప్రస్తావన తీసుకు వచ్చారు. ఎన్ డి ఎ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఈ సమస్యలను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ చేసిన బుట్టా రేణుక





**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, నామినేషన్ దాఖలు చేశారు. ఆమెకు పార్టీ శ్రేణులు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ జన నీరాజనం పలికారు. గురువారం పట్టణంలోని స్థానిక వైసిపి కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ మీదుగా వేలాది మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు.తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన ఎమ్మిగనూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి,కర్నూలు జిల్లా వైసిపి ఎంపి అభ్యర్థి బీవై రామయ్య , వీరశైవ లింగాయత్ అధ్యక్షులు రుద్రగౌడ్, నందవరం మండలం అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి సర్పంచ్ విరుపాక్షి రెడ్డి వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

# సమాజ్వాది పార్టీకి మారం తిరుపతి యాదవ్ రాజీనామా

**పెద్దపల్లి, ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన సుల్తానాబాద్ మండల అధ్యక్షులు సదానందం యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జూలపల్లి మండల అధ్యక్షుడు మారం వెంకటరమణ యాదవ్, ఎలిగేడు మండల అధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాస్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు తాత రాజు యాదవ్, ఓదెల మండల అధ్యక్షులు ఐలయ్య యాదవ్ లతో కలిసి సమాజ్ వాది పార్టీ నేత మారం తిరుపతి యాదవ్ పత్రికా ముఖంగా సమాజ్ వాది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. వారి వ్యక్తిగత కారణాలతో పార్టీ సిద్ధాంతాలకు, ఎజెండా అంశాలకు పనిచేయలేకపోతున్నానని సమాజ్వాది పార్టీ నా కుటుంబమని నా కుటుంబం నుంచి నేను వెళ్ళిపోతున్నందుకు చాలా బాధగా ఉందని తెలియపరుస్తూ సమాజ్వాది పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు అఖిలేష్ యాదవ్ మా రాజీనామాలను ఆమోదించాలని కోరుతూ రాజీనామాలు సంయుక్తంగా చేయడం జరిగింది.



# మానవత్వమే మతం -బి ఆర్ ఎస్ నేత రఘునాథ్ రెడ్డి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్ పరిధిలోని జమీతుల్ ఉల్ అన్సార్ (శేరిలింగంపల్లి) కమిటీ అధ్యక్షుడు అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈద్-ఉల్-ఫితుర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మనమంతా మనుషులం,మానవత్వమే మన మతం. ప్రతి మతంలో కొన్ని సుగుణాలు ఉంటాయి.అలాగే కొన్ని నచ్చని అంశాలు ఉంటాయి. మంచితనం,మానవత్వం అనే సద్గుణాలు లేని మతం ఏదైనా సంస్కరించబడాల్సిందే. ప్రపంచంలో ఉన్నవి రెండే రెండు మతాలు అవి మంచి, చెడు మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ గౌడ్,అక్బర్, యూసఫ్,అంజాద్ తదితరులు పాల్గొన్నారు.




# దర్గా లో ప్రార్థన నిర్వహించిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలో ముందుగా దర్గాలో ప్రార్థనలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సింగ్ రావు,నరందేర్ రెడ్డి, కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,రాములు గౌడ్,డివిజన్ అధ్యక్షులు భారత్ గౌడ్,పల్లపు సురేందర్,అభిషేక్ గౌడ్,నియోజకవర్గ నాయకులు,డివిజన్ నాయకులు,మైనారిటీ నాయకులు ,మహిళల అధ్యక్షులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
O.S. No. 166 of 2023

Between :-
Battula Venkat Reddy & Another ... Plaintiffs
Vs
Swasthik Digital Press, Rep., its Managing Partner: Vadugu Chandra Sekhar & 2 Others ... Defendants

To
1. Swasthik Digital Press, Rep., its Managing Partner, Vadugu Chandra Sekhar, S/o. Venkateswara Rao, R/o. D.No. 27-1/5-3, Mudda Subbaiah Street, Governorpet, Vijayawada.
2. Vadugu Chandra Sekhar S/o. Venkateswara Rao, Hindu, Aged About 38 Years, Business, R/o. D.No. 11-98, Polakam Padu, Tadepalli, Guntur District.
3. Cherukumilli Kameswara Rao, S/o. Subrahmanyam, R/o. D.No. 48-19-5/3, Flat No. 104, 'A' Block, Reshma Apartments, Currency Nagar, Vijayawada.

పై నెంబరు దావాలో ప్రతివాదులైన మీరు ప్రతివాదుల నెంబర్లు 1, 2 మరియు 3 వార్లు అయి ఉన్నారు. పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం ది. 10-05-2024 నకు వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన ఉదయం 10-30 గంటలకు పై నెంబరు కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు మీ ద్వారా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని తెలియపరచుకోగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షముగా తీర్మానించెదరు.

**వాయిదా తేది : 10-05-2024**
(By Court Order)
**Sri Pilla Ravi**
Advocate
Samarangam Chowk,
Vijayawada.
18-4-2024

**విజయవాడ 1వ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**O.S. No.467/2016**
**I.A. 165 of 2023**

సి. లలితామణి ... పిటిషనరు/వాది
Vs
కొట్రా జగదీష్ వగైరాలు ... రెస్పాండెంట్లు

**R-8** : తేలప్రోలు రామ సుబ్బారావు, తండ్రి : వెంకట సుబ్బయ్య
**R-9** : తేలప్రోలు విక్రమ్, తండ్రి : రామ సుబ్బారావు
**R-10** : తేలప్రోలు ప్రతాప్, తండ్రి : రామ సుబ్బారావు
R-8, R-9, R-10 R/o. 7-9-22/2, 1st క్రాస్, ఆకుల రాజేశ్వరరావు వీధి, భవానీపురం, విజయవాడ - 12.
**R-11** : కొట్రా నిర్మల, భర్త : లేటు నిరంజన్ ప్రసాదు, 16-5-4, సంజీవరావు వీధి, పూర్ణానందంపేట, విజయవాడ - 3.

పై దావాలో 4వ ప్రతివాది చనిపోయినందున వారి వారసును యీ దావాలో పార్టీగా జేర్చమని I.A. 165 of 2023 దాఖలు చేయుగా రెస్పాండెంట్లు 8 to 11 లకు నోటీసు నిమిత్తం ది. 25-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. సదరు రెస్పాండెంట్లుకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
**పి. శేషు మోహన్**
పిటిషనరు తరుపున అడ్వకేటు
విజయవాడ.
18-4-2024

# బీసీ అభ్యర్థులను గెలిపించుకుని బీసీ రాజ్యాధి సాధికారతను సాధిద్దాం.

## -రాష్ట్ర బీసీ నేత భేరి రామచంద్ర యాదవ్

## బిఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు బీసీ నాయకుల మద్దతు.



**హైదరాబాద్,ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జాతీయ బీసీ ఐక్యవేదిక చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పార్లమెంటు లోకసభ ఎన్నికల సందర్భంగా పురస్కరించుకొని ఉమ్మడి రాష్ట్రాల్లో, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఎంపీ అభ్యర్థులను మన ఓటు మనకే నినాదంతో గెలిపించుకోవాలని అంతకుముందు పత్రికా సమావేశంలో పేర్కొనడం జరిగింది. చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి ప్రముఖ బిసి నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గురువారం బీసీ ఐక్యవేదిక ముఖ్య నాయకులు కలిసి ఎంపీ ఎలక్షన్ల సందర్భంగా పురస్కరించుకొని సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీలకు రాజ్యాధికారమే ఏకైక ముఖ్యమని అందరూ పని చేస్తామని కాసానికి తెలియజేయడం జరిగింది. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కూడా పార్టీ బీఫామ్ వచ్చిన తర్వాత ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తలు అభిమానులతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించుకుని ప్రణాళిక ప్రకారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీసీ ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు అందరికీ ప్రాధాన్యత ఇస్తూ జెసి ఏర్పాటు చేసుకొని ప్రచారంలోని నిమగ్నం అవుదామని బిసి ఐక్యవేదిక నాయకులకు అధ్యక్షులకు తెలుపడం జరిగింది. తెలుగు రాష్ట్రాల చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు దేవీ రామచందర్ యాదవ్ జేఏసీ ప్లానింగ్ ప్రకారం తెలుగు రెండు రాష్ట్రాల్లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల అధిపత్యములో నడుస్తున్న పవర్ పాలిటిక్స్ గెలుపు బాటలో నడిచి అధికారం మనం సాధించాలని అందుకోసం బీసీ ఐక్యవేదిక రెండు రాష్ట్రాల్లోనూ పనిచేస్తుందని కార్యవర్గం సాక్షిగా కాసానికి తెలపడం జరిగింది. శేరిలింగంపల్లిఉన్న నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ యాదవ్ అడ్వకేట్ కాసానితో సంప్రదింపుల సందర్భంగా ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అభ్యర్థుల కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తామని, సిరి లింగంపల్లిలోని 10 డివిజన్లలో ప్రచార కార్యక్రమం నిర్వహించి గెలిపించుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం సమావేశంలో ఎన్నికల కమిటీ చైర్మన్ అంబటి చెన్నయ్య, సిటీ అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, నేషనల్ కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, జేఏసీ కార్యదర్శి రామన్న వీరి సమక్షంలో చర్చలు జరిగినాయి.ఈ సమావేశంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్, మెదక్ జిల్లా అధ్యక్షులు నరసింహులు, అశోక్ యాదవ్ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# కారు దిగి కాంగ్రెస్ గూటికి

- కొండాపురం గ్రామం నుంచి 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొర్రూర్ ఏప్రిల్ 18(వార్తా ప్రభ)** రాయపర్తి మండలం కొండాపురం గ్రామానికి చెందిన 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో తొర్రూరు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందనే నమ్మకంతో, నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాల ప్రజలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారన్నారు. కాంగ్రెస్ పార్టీపై మాపై నమ్మకం ఉంచి పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడమే ఏకైక లక్ష్యం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి వారు నిరంతరం కృషి చేస్తామన్నారు. కొత్తగా పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కొత్త పాత తేడా లేకుండా కలుపుకొని జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన కడియం కావ్యాను మన నియోజకవర్గ నుండి భారీ మెజార్టీని అందించే విధంగా ప్రతి కార్యకర్త ఓ సైనికుల్లాగా పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**G.W.O.P. No. 24/2024**
(మైనరు అయిన మొహమ్మద్ అమీన్, S/o. Md. అసిఫ్, వయస్సు 1 సం. 11 నెలలు విషయం గురించి)

Between :-
కరే రమ్య @ పర్వీన్ ... పిటీషనర్
మరియు
Md. అసిఫ్, డోర్ నెం. 30-40, మల్కాపట్నం, మోసెస్ మోహన్ స్ట్రీట్, మచిలీపట్నం, క్రిష్ణా జిల్లా. ... రెస్పాండెంట్

పై నెంబరు O.P. లో పిటీనర్‌ను గార్డియన్‌గా ధృవీకరణ కొరకు పై పిటీషన్‌ను పిటీషనర్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు వున్న యెడల ది. 02-05-2024 న పై కోర్టు వారి యెదుట ఉదయం గం. 10-30 ని.లకు హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందు మూలంగా తెలియ జేయడమైనది.

**వాయిదా తేది : 02-05-2024**
(శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
**మహ్మద్ రఫీ**
పిటీషనర్ తరపున న్యాయవాది
మచిలీపట్నం.
18-04-2024

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు పంపిణీ

**గిద్దలూరు, ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, ముళ్లపాడు గ్రామంలోని గంజి వీరభద్రయ్య ఉన్నత పాఠశాల నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి చేతులమీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు పంపిణీ చేయడం జరిగినది. ఫిబ్రవరి 22 ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా కోలాటం నరసింహారెడ్డి పాత్రలు వేషధారణ హెల్త్ సూపర్వైజర్ అబిబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు అలాగే వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి



బేస్తవారం ఉదయం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశభక్తి కలిగినటువంటి వ్యక్తిఅని కొనియాడారు దేశభక్తి కలిగిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి వ్యక్తులను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకున్నట్లయితే వారి యొక్క స్ఫూర్తిని ఎక్కువగా నింపుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అప్పుడే మనలో కూడా మంచి భావాలను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి ముందుకు వెళ్తామన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు కూడా ఇప్పటి నుండే జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను తోటి విద్యార్థిని విద్యార్థులను గౌరవిస్తూ మన గ్రామాల్లో ఉన్నతమైనటువంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని పల్లెలు పట్టణాలు అభివృద్ధి ఎలా చెందాయని, నిత్యం విద్యార్థులు గమనించాలన్నారు. బాల్యం దేవుడిచ్చిన వరమన్నారు ఈ కార్యక్రమంలో బాల వెంకటరెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరికీ ఆత్మీయ ఆహ్వానం బొడ్డు నోబుల్.

## నేడే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ నామినేషన్.



**: కైకలూరు ఏప్రిల్ 18 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ నామినేషన్ నేడు అనగా 19/04/2024 శుక్రవారం నాడు అనగా నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. కైకలూరు మండలం, కైకలూరు ఎమ్మార్వోకార్యాలయం నందు ఉదయం 11 గంటలకు నామినేషన్ సమర్పిస్తారు.,రూట్ మ్యాప్: ఉదయం 10 గంటలకు. కైకలూరు పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీ బొడ్డు నోబుల్ ఇంటి వద్ద నుండి బయలుదేరి కైకలూరు కోరుకొల్లు రోడ్డు నుండి ఫైర్ స్టేషన్,మార్కెట్ యార్డ్, సంత మార్కెట్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, మసీద్ సెంటర్, ఎండిఓ ఆఫీస్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకుని నామినేషన్ సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, దళిత నాయకులు, బొడ్డు నోబుల్ అభిమానులు, కుటుంబ సభ్యులు, తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ మనవి చేశారు.

# శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి

## -కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్



**జవహర్ నగర్, ఏప్రిల్, 18:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లో నిర్మిస్తున్నటువంటి శ్రీ పోచమ్మ గుడి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్నటువంటి పనులను పర్యవేక్షిస్తున్నటువంటి కమిటీ సభ్యులు అధ్యక్షులు సాంబయ్య గౌడ్, మరియు డివిజన్ కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్ఈ కార్యక్రమంలో మునిగల సతీష్ కుమార్, మాట్లాడుతూ పోచమ్మ గుడి నిర్మాణంలో భాగంగా ప్రతి ఒక్కరు కూడా ఆర్థికంగా సహాయపడి ఇట్టి ఒక నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతూ అమ్మవారి ఆశీస్సులు పొందే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సాంబయ్య, సెక్రెటరీ ప్రతాప్ చారీ, ట్రెజరర్ లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ సుశీల సత్యనారాయణ, రాధాకృష్ణ, సాయి,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి తప్పనిసరిగా కృషి చేయాలి...

## బండి రమేష్



**కూకట్ పల్లి ఏప్రిల్ 18(వార్తాప్రభ):** కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల నుంచి ఎం పి స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి తప్పనిసరిగా కృషి చేయాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఈనెల 19న జరిగనున్న విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా బుధవారం రోజున కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లోనీ సితార హెటల్లో ముఖ్య నాయకులతో కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో వీలైనంత త్వరగా కమిటీలు నియమించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఒక దగ్గర త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ మతపరంగా జనాభాను విడదీయడం అవసరం లేదని అది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రతి ప్రయోజనాల కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయంమే లక్ష్యంగా పోరాడాలని సూచించారు. ఈ సమావేశంలో టీపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరిసతీష్ రెడ్డి , గొట్టుముక్కల వెంకటేశ్వరరావు , కొప్పిశెట్టి దినేష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు .

# రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్ల పై సమీక్ష



**వరంగల్ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 5% రిబేట్ పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో రెవెన్యూ అధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన పన్ను వసూళ్ల పై సమీక్ష కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 5% పన్ను రిబెట్ చెల్లింపు అంశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

# ఎడిటోరియల్

## షర్మిల బోరు కొట్టిస్తున్నారా? సభలు పలచబడుతున్నాయ్!!

కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ వైఎస్ షర్మిల సభలు పలచబడుతున్నాయ్. ఇదే సమయంలో ఆమెకు నిన్న మొ న్నటి వరకు కవరేజ్ ఇచ్చిన కొన్ని మీడియా సంస్థలుకూడా.. కవరేజీ తగ్గించాయి. దీనికి కారణం.. ఏంటని ఆరా తీస్తే.. షర్మిల ప్రసంగాల్లో పాడిందే పాట పాడుతున్నారని అంటున్నారు కాంగ్రెస్ నాయకులు. షర్మి ల అంటే.. అభిమానం ఉ న్నా.. కొన్ని విషయాల్లో ఆమెతో విభేదిస్తున్న వారు కూడా ఉన్నారు. వివేకానంద రెడ్డి హత్యను ఒక్క దాన్నే టార్గెట్ చేసుకుంటే.. పార్టీ ఎదగదని.. ఆమెకు పదే పదే చెబుతున్నారు.దీంతో షర్మిల పంథా మార్చినా.. కొత్త సంగతులు.. కొత్త విషయాలు ఎక్కడా ప్రస్తావించడం లేదు. హోదా గురించి పదే పదే చెబుతున్నారు. చంద్రబాబు, జగన్లు బీజేపీ తొత్తులని అంటున్నారు. ఈ రెండు పార్టీ లకూ ఓటేస్తే.. బీజేపీకి వేసినట్టేనని అంటున్నారు. ఇవన్నీ.. ఆమె పదే పదే చెబుతుండడంతో సభలకు వచ్చిన వారు ఎక్కువ సేపు నిలవడం లేదు. కేవలం ఐదు పది నిమిషాల్లోనే సభలు పలచబడుతున్నా యి. దీంతో జనాలను పోగు చేయలేక నాయకులు తలపట్టుకుంటున్నారు.గత రెండు మాసాలుగా షర్మిల.. ఎక్కడ ప్రసంగించినా.. సీఎం జగన్పై విమర్శలు చేశారు. తీవ్రస్థాయిలో రెచ్చిపోయారు. ఇవి ఓ వర్గం మీడియాలో హైలెట్ అయ్యాయి అయితే.. ఎన్నికల సమయం వచ్చే సరికి.. ఆమె మరో రెండు పార్టీలను కూడా టార్గెట్ చేయడం ప్రారంభించారు. దీంతో మీడియా ఫోకస్ తగ్గిపోయిం ది. పైగా.. కాంగ్రెస్లో ఉన్న సీనియర్లు.. సీఎం జగన్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్ల ప్రయోజనం లేదని.. ఆయనపై మరింత సింపతీ పెరుగుతుందని సూచించారు.దీంతో ఏమనుకున్నారో ఏమో.. వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం తగ్గించారు.. చెప్పిందే చెబుతున్నారు. దీంతో ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పందన రావడం లేదు. నామినేషన్ల ఘట్టం ప్రారంభానికి ముందు.. తర్వాత.. ఎన్నికల ప్రచారంలో తేడా ఉంటుంది. అప్పటి వరకు ఎలా ఉన్నా.. ఈ 25 రోజులు మాత్రం కీలకం. ఈ సమయంలో ఓటు బ్యాంకును ప్రభావితం చేసుకోవాలి. ఈ దిశగా షర్మిల ప్రిపేర్ అయినట్టు కనిపించడం లేదు. దీంతో షర్మిల సభలకు వచ్చేవారు తగ్గిపోయారనేది వాస్తవం.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 133 మంది వ్యక్తులుకు జరిమానా విధించిన న్యాయస్థానం వారు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ శ్రీ క్రాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్ వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో గురువారం 2వ, 3వ మరియు 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 133 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఆరవ మరియు ఏడవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తులు జి.లెనిన్ బాబు, సురేష్ బాబు ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. వీరిలో జరిమానా కట్టని నలుగురు వ్యక్తులకు ఒకొక్కరికి 15 రోజులపాటు జైలు శిక్ష విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా తాతా తెలియజేశారు.

## స్థానిక సమస్యల పై ప్రత్యేక దృష్టి

### నియోజకవర్గ ప్రత్యేక మేనిఫెస్టో

### కూటమి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాద్

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):**-టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రాగానే ఇబ్రహీంపట్నం లోని ప్రధాన సమస్యలపైన దృష్టి సారిస్తానని తెలిపారు కూటమి ఉమ్మడి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్. ముఖ్యంగా ప్రధాన తాగునీటి సమస్య ఇంటింటికి కొలాయి డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపరుస్తానని అన్నారు. ఇబ్రహీంపట్నంలో 12, 13, 14 డివిజన్లలో గడపగడపకు టిడిపి ప్రచారాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్.బూడిద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానని,డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ సమస్యలపై అధినేత



చంద్రబాబు నాయుడు తో చర్చించిన తరువాత కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మరియు మైలవరం నియోజకవర్గం మేనిఫెస్టోని విడుదల చేస్తామన్న కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్.ఇబ్రహీంపట్నం మండలంలో ఇంటింటికి తాగునీటి సమస్య పరిష్కారం కోసం మరియు బూడిద చేరు అక్రమ నిలవాలపై స్పందించి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తా అన్నారు.గడపగడపకు నీరాజనాలతో స్వాగతం పలికిన ఇబ్రహీంపట్నం వాసులు.టిడిపి జనసేన బిజెపి ఓటమి అభ్యర్థికి తమ ఓటు అంటూ స్థానికులు నీరాజనం పలికారు.

## నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిన్నప్పయ్య




**రాయదుర్గం ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాయదుర్గం పట్టణంలో ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ ప్రక్రియ గురువారం కట్టుదిట్ట భద్రత నడుమ ప్రారంభమయ్యింది. మొదటి రోజే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిన్నపయ్య ఈవో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాయదుర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం తధ్యమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్, టిడిపి రెండు పార్టీలతో ప్రజలు విసుగు చెందారన్నారు.

# నేడు వైసీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి.ఆసిఫ్ నామినేషన్

- ఉదయం 8గంటలకు పంజా సెంటర్ నుంచి ర్యాలీ ప్రారంభం
- వైయస్సార్ కుటుంబ సభ్యులు - పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలి
- వైసీపీ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ పిలుపు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా భవానీపురంలోని నియోజకవర్గ ఎన్నికల ప్రధాన కార్యాలయంలో ఆయన గురువారం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు.వైసీపీ శ్రేణులనుద్దేశించి ఆసిఫ్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8గంటలకు పంజా సెంటర్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. పంజా సెంటర్ నుండి గణపతిరావురోడ్డు, నెహ్రూబొమ్మ సెంటర్, కేటీ రోడ్డు, చిట్టినగర్, సొరంగం, సితార జంక్షన్, చెరువు సెంటర్, కుమ్మరిపాలెం సెంటర్ మీదుగా పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎమ్మార్వో కార్యాలయం సమీపం వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొంటారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు. రాష్ట్ర, జిల్లా చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, పార్టీ వివిధ సంఘాల నాయకులు మహిళా మణులు , వైసీపీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్ నుంచి పార్టీ కార్యకర్తలు హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక నాయకులు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలన తమను తప్పకుండా గెలిపిస్తుందని ఆసిఫ్ ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ ఎన్నికల పరిశీలకులు. గుబ్బ చంద్రశేఖర్ గారు.పలువురు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సిద్ధం అంటున్న వారిపై యుద్ధం ప్రకటించిన తెదేపా బీజేపీ జనసేన సైనికులు వెంటరాగా

### ఇక విజయ భేరీ మోగించడం తధ్యం అంటూ ముగిసిన సుజనా చౌదరి నామినేషన్ పర్వం

### నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం

### ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి హామీ







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) గురువారం నామినేషన్ పర్వం అట్టహాసంగా జరిగింది. చిట్టినగర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత చిట్టినగర్ కొత్త అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు . మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ,టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, చెన్నుపాటి శ్రీనివాస్, ఎమ్మెస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, జన సైనికులు అమ్మిశెట్టి వాసు ,రజిని, కూటమి అభ్యర్థి సుజనా కు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయం నుంచి బీజేపీ, టీడీపీ, జనసేన అభిమానులతో కలిసి సిద్ధం అంటున్న వారిపై యుద్ధం అంటూ తెదేపా, బీజేపీ జనసేన సైనికులు ముందుకు దూకగా భారీ ర్యాలీగా విజయ భేరీ మోగించడం తధ్యం అంటూ నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. ప్రచార వాహనంలో సుజనా చౌదరి వంగవీటి రాధాకృష్ణ కేశినేని శివనాథ్ ప్రజలకు అభివాదం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయమని పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే బెస్ట్ గా నిలుపుతానని సుజనా చౌదరి చెప్పారు. నియోజకవర్గ కొండ ప్రాంత ప్రజల కష్టసుఖాలు దగ్గరనుంచి చూశానని వారి సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలల్లో నియోజకవర్గ అభివృద్ధి ని విస్మరించారన్నారు. కుల మతాలకు అతీతంగా సమర్థ లక్షణాలున్న నాయకుడిని ఎన్నుకోవాలని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రాజీలేని పోరాటం చేస్తానన్నారు. కేంద్రంలో ఎన్డీయే హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఎన్డీఏ కూటమిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు.డబల్ ఇంజన్ సర్కార్ తో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఓటేయాలని సూచించారు. మాటల మనిషిని కాదని చేతల్లో చేసి చూపిస్తానని పశ్చిమ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.చంద్రబాబుకి కానుకగా ఇస్తా-కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ విజయవాడ ఎంపీ స్థానంలోనూ దీని పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని ఈ సీట్లను గెలిచి చంద్రబాబుకి కానుక ఇస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# పేదల పాలిట కరుణామయుడు సుజనా సేవలు నిరుపమానం

### మాల మహానాడు నేత బండి బాలయోగి

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ వెస్ట్ నుండి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి గెలుపు ఆయన కంటే నియోజకవర్గం లోని పేదలకే ముఖ్యం అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి బాలయోగి అన్నారు. విజయవాడ లోని హొటల్ ఆర్. కే కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన సుజనా మద్దత్తు సన్నాహక సదస్సులో బండి పాల్గొని ప్రసంగించారు. విజయవాడ వెస్ట్ లో సుజనా చౌదరి పోటీ చెయ్యడం నియోజకవర్గం ప్రజలకు శుభ పరిణామం అని,. పేదలపట్ల ఆయన కరుణామయుడు అని బండి కొని యాడారు.ఉన్నత వ్యక్తిత్వం, విలువలు కలగిన సుజనా గారు పోటీ చెయ్యడం నియోజకవర్గం లోని పేద ప్రజల అదృష్టమని అన్నారు. ప్రతి ఇంటికి మేలు జరగాలి అంటే సుజనా చౌదరి గెలవాలి



అన్నారు. ఇప్పటికే కోట్లాది స్వంత నిధులు వెచ్చించి సుజనా ఫౌండేషన్ ద్వారా పేదలను ఆదుకున్న ఆయన సేవలు నిరూపమానం అన్నారు . తెలుగు దేశం సీనియర్ నాయకులు జీవరత్నం మాట్లాడుతూ శిఖర సామానుడైన సుజనా చౌదరి మన యం. ఎల్. ఏ అభ్యర్థి కావడం నియోజకవర్గం ప్రజల అదృష్టమన్నారు. ముఖ్య మంత్రి స్థాయి వ్యక్తి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నప్పుడు అన్ని కులాలు, మతాలు ఆయన కు అండగా నిలవాలి అన్నారు. బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు ఎల్లసిల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్టం లోని ప్రజలందరి కళ్ళు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైపు ఉన్నాయని సుజనా ని బంపర్ మెజారిటీ తో గెలిపించాలి అన్నారు.తెలుగు దేశం నాయకులు దేవరాజ్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తి అయ్యే వరకూ ప్రతి భూతు కార్యకర్త అప్రమత్తంగా ఉండాలన్నారు. జగన్ రద్దు చేసిన దళితుల 27 పథకాలు తిరిగి అమలు కావాలంటే సుజనా గెలుపు అనివార్యం అన్నారు.కార్యక్రమం సమన్వయకర్త బీజేపీ అధికార ప్రతినిధి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. డి. విల్సన్ మాట్లాడుతూ విభజిత రాష్ట్రంలో, 11 విద్యాసంస్థలు ఒకే ఏడాది తీసుకురావడంలో, రాజధానికి నిధులు సమకూర్చడం లో, పోలవరం కి నిధులు సకాలం లో రాబట్టడం లో సుజనా చౌదరి పాత్ర స్మరణీ యమన్నారు.



## పిడుగుపాటుకు యువకుడి మృతి

**ఉరవకొండ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వజ్రకరూర్ మండలం చాబాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలో పిడుగుపాటుకు గురై వినోద్ (27) అనే యువకుడు మృతి చెందాడు. పొలంలో మిర్చిని సంచులలో నింపి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్థులు గమనించి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

# రాజకీయాలలో నయా ట్రెండ్

**విస్సన్నపేట ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక తిరువూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో నయా ట్రెండు నడుస్తోంది. వివరాలలోకి వెళితే ఒక స్వీట్ వాయిస్ తో ఒక కాల్ వస్తుంది. ఆ కాల్ ద్వారా ఒక 16



సంవత్సరాల యువతి మాట్లాడుతూ నమస్కారమండీ. నా పేరు ఎక్స్ ఎక్స్ ఎక్స్, మన తిరువూరు నియోజకవర్గం నుండి ఫలానా పార్టీ నుండి పలానా అభ్యర్థి పోటీ చేస్తున్నారు. ఆ అభ్యర్థి ఎన్నికల గుర్తు ఫలానా కావున మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నాము అని ఒక వాయిస్ కాల్ వస్తుంది. ఆ పోటీ అభ్యర్థి ఎవరో తెలియదు ఓటర్ కు పరిచయం ఉండదు ఒకవేళ గెలిస్తే ఆయన ఎక్కడ ఉంటాడో తెలియదు.స్థానికుడా కాదా అన్న సమాచారం కూడా లేదు. అసలు విషయం ఏమిటంటే 40 వేల రూపాయలు సెల్ ఫోను తోపాటు నియోజకవర్గంలో ఉన్న ఫోన్ నెంబర్లు సేకరించి ఒక బుక్ లెట్ ఇవ్వటంతో ఫోన్ ఉచితంగా వస్తుందని ఈ తాపత్రయమంతా అని తెలిసింది. ఒక ఫోన్ తో నియోజకవర్గం లో విజయం సాధించటం అంత తేలిక అయితే లక్షల విలువ చేసే ఫోన్లు అందించి మండలానికి వంద మందిని నియమించగలిగిన నాయకులు కూడా ఉన్నారని సర్వత్రా అనుకుంటున్నారు.

## టీడీపీలో చేరిన భీమిలి, జీడీ నెల్లూరు వైసీపీ నేతలు

### కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు

**అమరావతి :ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో భీమిలి, జీడి నెల్లూరు నియోజకవర్గాల వైసీపీ నేతలు గురువారం టీడీపీలో చేరారు. వీఎంఆర్డీఏ ఛైర్ పర్సన్ అక్రమాని



విజయనిర్మలవెంకట్రావుతో పాటు విశాఖజిల్లా చిరంజీవి (చిరు)సేవా సంఘం అధ్యక్షులు దుక్క కృష్ణాయాదవ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒమ్మి దేవుడు, పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిరాజు, మాజీ సర్పంచులు గేదెల చంద్రారావు, నమ్మి వెంకట్రావు, భీమిలి 25వ వార్డు అధ్యక్షులు గడిదేశ సూర్యబాబు చేరారు. జీడి నెల్లూరు నుండి సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ బాబు నాయుడు, మాజీ సర్పంచ్ జయచంద్ర నాయుడు చేరారు. వీరికి చంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో చోరీ



**విసన్నపేట ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో హుండీ పగలగొట్టి నగదు దొంగలు దోచుకెళ్లారు. ఈ విషయమై ఆలయ నిర్వాహకులు ఆర్ బిఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు చట్ట ప్రకారం ముందుకు వెళతామన్నారు. రెండు లక్షలకు పైగా నగదు ఉన్నట్టు అంచనా వేస్తున్నామన్నారు. దొంగలు కానుకల హుండీ ఎత్తుకు వెళ్లి లాకర్ పగలకొట్టి నగదు వెతుకు వెళ్లారని గతంలో పలు దొంగతనాలు చేసిన వ్యక్తిపై తమకు అనుమానాలు ఉన్నాయన్నారు.

### సిద్ధం సిద్ధం అంటున్న వైసీపీ నాయకులపై ఎన్నికల యుద్దంకి మేముసైతం అంటూ....

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో సుజనా ర్యాలీలో పాల్గొన్న టిడిపి శ్రేణులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి వై. సుజనా చౌదరి నామినేషన్ ర్యాలీలో తెలుగుదేశం 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో సిద్ధం సిద్ధం అంటున్న వైసీపీ నాయకులపై ఎన్నికల యుద్దానికి మేముసైతం అంటూ వందలాదిమంది తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం జనసేన బలపరిచిన కూటమి కూటమి బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ర్యాలీనీ తమ వంతుగా జయప్రదం చేయాలని పేరా బత్తుల రమణ చేసిన ప్రయత్నాల్లో భాగంగా ఈ ర్యాలీలో 48వ డివిజన్ నుంచి వందలాదిమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా పేరా బత్తుల రమణ మాట్లాడుతూ తమ నాయకులు బుద్ధ వెంకన్న నాగుల్ మీరాల ఆధ్వర్యంలో తామంతా బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి నామినేషన్ ర్యాలీకి తరలి వచ్చామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో విజయవాడ ఎంపీగా కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యేగా సుజనా చౌదరి అఖండ విజయం సాధిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు పిళ్ళా బంగారయ్య, మద్దినేని చెంచయ్య, భోగవల్లి నాగబాబు, సగురుపిళ్ల రమేష్ ,ఉప్పాడి రాము, ముచ్చిపల్లి శ్రీను, ఎస్.కె నాగూర్, ఈది పార్వతి, పొన్నాడ రాము, రాయన రాజా , పేరా బత్తుల వీరకుమార్, ఎస్.కె.కాజా తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి లో వాహనాల రాకపోకలు మళ్లింపు

**పుట్టపర్తి ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో పోలీసులు వాహనాలను మళ్ళించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంటుకు సంబంధించిన నామినేషన్ల కేంద్రం ఏర్పాటు చేయగా కలెక్టర్ కార్యాలయ సమీపంలో పోలీసులు భారీ కేట్లు ఏర్పాటు చేసి, వాహనాలను మళ్ళించారు. పుట్టపర్తి బస్టాండ్ నుంచి బస్సులు ఇతర వాహనాలను బైపాస్ రహదారి గుండా మళ్లించారు.

# వత్సవాయి గ్రామంలో బారి అక్రమ మద్యం నిల్వలను గుర్తించిన సెబ్



**వత్సవాయి ఏప్రిల్ 18 (వార్తప్రభ)**గురువారం ఇంటెలిజెన్స్ బృందం విజయవాడ వారితో తో కలిసి వత్సవాయి మండలం వత్సవాయి గ్రామంలో ఆర్ఎస్‌నెం 164లో ఉన్న వల్లంకొండ రమణయ్యకు చెందిన వ్యవసాయ భూమి వద్ద నాన్ డ్యూటీ లిక్కర్ కేసులను గుర్తించారు. నిందితుల వివరాలు ఏ1 (భూమి యజమాని) వల్లంకొండ రమణయ్య వయసు 48 లుగా గుర్తించి అతని విచారించగా ఏ2 చీకటిమళ్ల గోపి వయసు 30,ఏ3 షేక్ నాగులు వయస్సు 30,ఏ4 వల్లంకొండ రమేష్ ,వయస్సు 50 లు వత్సవాయి గ్రామానికి చెందిన వారుగా సెబ్ సిఐ మణికంఠ రెడ్డి తెలియజేశారు.వీరి వద్ద నుండి ఓఏబి 180యంయల్ 250 సీసాలు,డైమండ్ ఫైన్ విస్కీ (180యంయల్)-903 సీసాలు,డౌన్ టౌన్ (180యంయల్)-37 సీసాలు కలసి మొత్తం 1190 సీసాలు (214లీటర్లు) అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని, వారి పై కేసు నమోదు చేసినట్లు సెబ్ జగ్గయ్యపేట సిఐ మణికంఠ రెడ్డి తెలియజేశారు.

# విజయోస్తూ... అంటూ దీవిస్తూ..ఎమ్మెల్యే అభ్యర్థులకు కి " బీ" ఫామ్స్ అందజేత



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల బరిలోకి దూకుతున్న జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థులను విజయోస్తూ..అంటూ దీవించి జై భారత్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట రామారావు (రాము) గురువారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని తన కార్యాలయంలో "బీ"ఫారాలు అందించారు. జేడీ లక్ష్మీ నారాయణ ఆశయాలు అనుసరించండి. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మార్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తద్వారా జై భారత్ నేషనల్ పార్టీ రాష్ట్రంలో తన సత్తా చాటాలని పోతిన వెంకట రామారావు (రాము) బీ ఫారాలు అందుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులకు పిలుపునిచ్చారు. ఐతే విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గా ఎన్నికల బరిలోకి దిగిన విషయం తెల్సిందే. బ్యాటరీ టార్చి గుర్తుపై ఓటెయ్యండని ఆయన పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొండప్రాంతాల్లో వందలాది మెట్లు ఎక్కుతూ దిగుతూ ఎన్నికల ప్రచారంలో పోతిన వెంకట రామారావు (రాము) దూసుకుపోతున్నారు.

# సుజనా చౌదరి నామినేషన్ కి యేదుపాటి ఆధ్వర్యంలో ర్యాలీ



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయోత్సవ ర్యాలీనా... ఎన్నికల నామినేషన్ ర్యాలీ నా.. అంటూ ప్రజలు నోర్లు వెళ్ళబెట్టి న చందంగా సాగిన తెదేపా బీజేపీ జనసేన సైనికుల ర్యాలీ కి యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో భావానిపురం లో భారీ ర్యాలీ జరిగింది. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సుజన చౌదరికి మద్దతుగా 41,42 డివిజన్ల కస్టర్ ఇంచార్జి యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో భారీగా తరలిన తమ్ముళ్ళు. అత్యుత్సాహంతో కథనం తొక్కారు.

**IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE COURT AT VIJAYAWADA**
**E.P. No. 475/2022**
**In**
**A.O.P. 22/2013**

Between :-
M/s. Shriram Transport Finance Company Ltd., Rep.,by its Authorised Signatory
Y. Koteswara Rao,Vijayawada. ... DHR/Claimant
And
1. Chandrala Srinivas
2. Jampani Srinivasa Raju
... JDR/Respondents 1 & 2

పై నెంబరు ఆర్బిట్రేషన్ E.P. No. 475/2022 In A.O.P. 22/2013 లో JDR No. 1 & 2 అయిన మీకు హాజరు నిమిత్తము పైన తెలిపిన Court లో ది. 30-04-2024వ తేదిన వాయిదా అయి వున్నది. కావున JDR 1 & 2 అయిన మీరు ది. 30-04-2024వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా గానీ, మీ ఫ్లీడర్ గారి ద్వారా గానీ పైన తెలిపిన కోర్టు నందు హాజరై పై కేసు నందు మీ ఇరువురికి గల ఆక్షేపణలు ఉన్న యెడల పైన తెలిపిన తేదిన పై కోర్టు నందు హాజరై తెలుపుకొనగలరు. లేనిచో మీ ఇరువురికి ఎటువంటి ఆక్షేపణలు లేవని శ్రీ కోర్టు వారు భావించి, మీ పరోక్షంగా పైన తెలిపిన కేసును తీర్మానించెదరు.

శ్రీ కోర్టు వారి Order ప్రకారం
ఇట్లు
**CH. RAVI KUMAR**
ADVOCATE
# 48-16-34, Kamineni Nagar, Ballemvari Veedhi, Vijayawada-520007, Krishna District.
Cell : 9441266502.
18-4-2024

**మహారాజశ్రీ మొదటి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**E.P. No. 61/2023**
**In**
**O.S. No. 7/2020**

Between :-
Mohammad Abdul Chan Basha ... DHR/Plaintiff
And
Shaik Abdullah ... JDR/Respondent 1
To
Shaik Abdullah,
S/o. Shaik Masthan,
R/o. D.No. 54-19-55/1,
LIC Colony, Gundala,
Vijayawada.

పై నెంబరు E.P. పిటిషన్‌లో JDR 1 అయిన మీకు శ్రీ కోర్టు వారి నుండి అనేక సార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది. 23-04-2024 వ తేదికి వాయిదా వేసి యున్నారు. కావున మీరు కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం గం. 10-30 ని.లకు మీరు గాని, మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమునందు తీర్మానించబడును.

**వాయిదా తేది : 23-04-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
**M.S. KHALID B.Com., B.L.,**
Advocate
# 54-18-39, Road No. 1, Radio Colony, ITI College Road, VIJAYAWADA-520008,
Cell : 9392111319
18-4-2024

# నేడు సీపీఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు నామినేషన్

ఉదయం 9 గంటలకు కేఎల్ రావు పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం
ప్రజలు స్వచ్ఛందంగా హాజరుకావాలని దోనేపూడి,
జి.కోటేశ్వరరావు పిలుపు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 : (వార్తా ప్రభ ప్రతినిధి )** ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా స్థానిక లెనిన్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఇండియా కూటమి తరపున కాంగ్రెస్, సీపీఎం బలపరిచిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలిచ్చి ఆశీర్వదించాలని కోరారు. పేదలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, అన్ని వర్గాల ప్రజల కోసం పోరాటం సాగించే సీపీఐ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా శుక్రవారం ఉదయం 9గంటలకు కేఎల్ రావు పార్క్ వద్ద నుంచి ప్రారంభమవుతుందని, కలరా హాస్పిటల్, చిట్టినగర్, తమ్మిన పోతరాజురోడ్డు(టీ పీ రోడ్డు), నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి, రథం సెంటర్ వరకు కొనసాగుతుందని వివరించారు. అక్కడి నుంచి పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో పాటు సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల రాష్ట్ర నాయకులు పాల్గొంటారని చెప్పారు. గతంలో పశ్చిమ నియోజకవర్గం నుంచి సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థులు తమ్మిన పోతరాజు, మరుపిళ్ల చిట్టి, పోతిన చిన్నా, ఉప్పలపాటి రామచంద్రరాజు, కె.సుబ్బరాజు, షేక్ నాసర్‌వలి తదితరులు 11సార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, రాష్ట్రంలోని ఈ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. కాంగ్రెస్, సీపీఐకి కంచుకోటగా ఉన్న పశ్చిమ నియోజకవర్గంలో మరోసారి సీపీఐ తరపున పోటీ చేస్తున్న తనకు కంక%-%కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, మూలి సాంబశివరావు, తాడి పైడియ్య, కొట్టు రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నెవీడు ఫీల్డ్ అసిస్టెంట్ తొలగించాలని ఎంపీడీవో కి వినతి పత్రం

■ కూలీలు చేయాల్సిన పనిని జెసిబి తో చేస్తున్న వైనం ■ హాజరు వేస్తే నీకు సగం నాకు సగం
■ ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగిన ఉపాధి హామీ కూలీలు



**వత్సవాయి ఏప్రిల్ 18 (వార్తప్రభ)**కన్నెవీడు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న చిట్టెమ్మను విధుల నుంచి తొలగించాలని కనివిడి గ్రామం నుండి ఉపాధి హామీ కూలీలు భారీ స్థాయిలో మండల కేంద్రమైన వత్సవాయిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. స్పందించిన ఎంపీడీవో భరత్ రాజ్ వారితో మాట్లాడగా ఇటీవల కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడుతుందని కూలీలతో చేయించాల్సిన పనులను కూలీల వద్దనుండి ప్రతి ఒక్కరి వద్ద నుండి 250 రూపాయలు వసూలు చేసి జెసిబి తో పని చేయిస్తుందని అదేవిధంగా పనికిరాని వారి కి సైతం కూలీల హాజరు పట్టికలో నమోదు కావడం మరియు వాస్తవంగా పనిచేసే వారికి వారం రోజులు చేస్తే కేవలం ఒక్కరోజు మాత్రమే హాజరు వేస్తున్నారని ఇదేమిటి అని అడిగితే మీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోండి అని పొగరుగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. మొదటినుంచి చిట్టెమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ గా కొనసాగడంతో మండలం మొత్తానికి నేనే అధికారిని అంటూ ఏ అధికారికి చెప్పిన నన్ను ఎవరు ఏమీ చేయలేరని అనే ధోరణితో ఉపాధి హామీ కూలీలను లెక్కచేయకుండా పని చేయించే దగ్గర కూడా చిట్టెమ్మ లేకుండా పనిచేసే ఆమె వద్దకు వెళ్లి హాజరు వేయించుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తుందని వాపోయారు అదేవిధంగా గ్రామంలో పలువురు వద్ద హాజరు వేసినట్లయితే వచ్చే డబ్బులలో చెరిసగం అనే కొత్త పంధాని అవలంబిస్తుందని. ఆమె చెప్పిన విధంగా వింటే హాజరు పట్టిలో పేరు నమోదు అవుతుంది. వినకపోతే నీకు పని లేదు అంటూ అందరి ముందే గొడవకు కాలు దిగుతుందని గ్రామం నుంచి వచ్చిన ఉపాధి హామీ కూలీలు తమ గోడును ఎంపీడీవో భరత్ రాజ్ ముందు వెళ్లబుచ్చారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు పై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవ అవాస్తవాలను వెలికి తీసి ఫీల్డ్ అసిస్టెంట్ పై వచ్చిన ఆరోపణలు నిజమని తెలిసినట్లయితే ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆమెను విధుల నుండి తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించుకొని వెళ్లారు.

# విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి ఎన్నికల పబ్లిక్ నోటీసు విడుదల

ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ
నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఆర్వో ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఫారం-1 ఎన్నికల పబ్లిక్ నోటీస్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్.డిల్లీరావు గురువారం ఉదయం విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్లు స్వీకరించడం జరుగుతోందని తెలిపారు. నామినేషన్ దాఖలుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం ప్రారంభమైన ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని.. ప్రభుత్వ సెలవు దినాల్లో మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, గరిష్టంగా రెండు నియోజకవర్గాల నుంచి నామినేషన్లను ఫైల్ చేయవచ్చన్నారు. నామినేషన్ల దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధిలోహాగరిష్టంగా మూడు వాహనాలు మాత్రమే అనుమతించబడతాయని అభ్యర్థితో సహా ఐదుగురు వ్యక్తులు మాత్రమే ఆర్వో కార్యాలయంలోకి అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



**తొలిరోజు నామినేషన్లు** నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబంధించి తొలిరోజు గురువారం ఇద్దరు వ్యక్తులు రెండేసి సెట్ల చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా కలెక్టర్, విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.డిల్లీరావుకు నామినేషన్లు సమర్పించారు. సోషలిస్టు యునిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) పార్టీ నుంచి విజయవాడ, అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన గుజ్జుల లలిత (61) నామినేషన్ దాఖలు చేశారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లా, తరిగొప్పుల మండలం, సోలిపురం గ్రామానికి చెందిన అర్జున్ చేవిటి (33) నామినేషన్ దాఖలు చేశారు.

# శ్రీ పెద్దింట్లమ్మ హుండీ ఆదాయం 14,29,977/లు



**కైకలూరు ఏప్రిల్ 18 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామం లో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు నెలకొల్పబడిన హుండీ లను ఈరోజు ఉదయం గం.10.00 లకు శ్రీ వి. సుధాకర్ శ్రీ తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో సదరు కార్యనిర్వహణాధికారి వారి సమక్షంలో తెరచి లెక్కించగా 55 రోజులకు గాను నగదు రూపంలో రూ.14,29,977/- లు, బంగారం 7 గ్రాముల 400 మిల్లి గ్రాములు, వెండి 440 గ్రాములు వచ్చినది అని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాల రావు ఒక ప్రకటనలో తెలియజేసియున్నారు. ఈ సందర్భంలో శ్రీ పెద్దింట్లమ్మ సేవా సమితి పందిరిపల్లిగూడెం వారు మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది లెక్కింపులో పాల్గొనియున్నారు.

# గ్రేటర్ పరిధిలో 5 లక్షల ఓట్ల తొలగింపు

**, హైదరాబాద్: ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రేటర్ పరిధిలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2023 జనవరి నుంచి ఇప్పటివరకు ఓటర్ల జాబితాలను సవరించి ఐదు లక్షలకు పైగా ఓట్లను తొలగించినట్లు బల్దియా కమిషనర్ రోనాల్డ్‌రాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన వారి ఓట్లు 47,141, వేరే ప్రాంతాలకు వెళ్లిన వారివి 4,39,801, డూప్లికేట్ ఓట్లు 54,259 ఉన్నట్లుగా గుర్తించి తొలగించి పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఓటరు జాబితాలో ఇంటి నంబర్ల అవకతవకలను గుర్తించి మొత్తం 1,81,405 ఓటర్ల వివరాల్లో సవరణలు చేసినట్టు పేర్కొన్నారు. వీటిలో అత్యధికంగా సికింద్రాబాద్ (31,042), కంటోన్మెంట్ (22,732), సనత్‌నగర్ (20,226) యాకుత్‌పురా (19,999), ముషీరాబాద్ (19,700), జూబ్లీహిల్స్ (14,429)లోనే ఉన్నాయని వెల్లడించారు. దీంతో పాటు డూప్లికేట్, పీఎస్ఇ (ఫొటో సిమిలర్ ఎంట్రీ), డీఎస్ఇ (డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీ)లను గుర్తించి తొలగించినట్టు తెలిపారు. వేర్వేరు పోలింగ్‌స్టేషన్లలో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి వారిని ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా సవరణలు చేసి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేసినట్టు చెప్పారు. ఈ ఏడాది మార్చి వరకు మొత్తం 3,78,713 ఓటర్లకు సంబంధించి మార్పులు చేసినట్టు వివరించారు.

# హిందూపురం ఎంపీ స్థానానికి నామినేషన్ దాఖలు

**హిందూపురం ఏప్రిల్ 18 (వార్తా ప్రభ)** హిందూపురం పార్లమెంట్ స్థానానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శాంతమ్మ తరపున లక్ష్మీనారాయణ రెడ్డి అనే వ్యక్తి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో బి. లక్ష్మీనారాయణ రెడ్డి అనే వ్యక్తి ఒక సెట్ నామినేషన్ పత్రాలను కలెక్టర్ అరుణ్ బాబుకు అందజేశారు. హెల్ప్ డెస్క్ లో ముందుగా నామినేషన్ పత్రాలను డిఆర్ఓ కొండయ్య పరిశీలించారు.

**విజయవాడ 1వ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
**O.S. No.467/2016**
**I.A. 97 of 2021**

సి. లలితామని ... పిటిషనరు/వాది
Vs
కొట్రా జగదీష్ వగైరాలు ... రెస్పాండెంట్లు
**R-10** : తేలప్రోలు ప్రతాప్,
తండ్రి : రామ సుబ్బారావు
R/o. 76-9-22/2, 1st క్రాస్,
ఆకుల రాజేశ్వరరావు వీధి,
భవానీపురం, విజయవాడ-12.

పై దావాలో 5వ ప్రతివాది చనిపోయినందున వారి వారసులను పార్టీగా జేర్చమని పై I.A. 97/2021 దాఖలు చేయగా 10వ రెస్పాండెంటుకు Notice నిమిత్తం ది. 25-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. సదరు రెస్పాండెంటుకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టులో హాజరయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
**పి. శేషు మోహన్**
పిటిషనరు తరుపున అడ్వకేటు
విజయవాడ.
18-4-2024

# మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన మెడికల్ స్కామ్ పెద్ద అవినీతి పుట్టకు నిదర్శనం. డిఎన్ఆర్

మా అమాయక నాయకులకు, కార్యకర్తలకు డబ్బులు ఏర చూపి లొంగ తీసుకుంటున్నారు డిఎన్ఆర్.



**మండవల్లి ఏప్రిల్ 18 (వార్తా ప్రభ)** ప్రతి వర్గం వారికి మేలు చేకూరే విధంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను జగన్ అందిస్తుంటే, గత వారి ప్రభుత్వంలో చేత కాకా మాట్లాడం వారి సంస్కారానికే వదిలేస్తున్నామని,అలాగే మన నియోజకవర్గం లోని ఈ ప్రతిపక్ష నాయకుడు అభివృద్ధి గురుంచి మాట్లాడటం చాలా ఆశ్చర్యం గా ఉందని, ఇతనుగతంలో బీజేపీ తరుపున నిలబడి టీడీపీ కి ఓట్లు వేయిస్తాడు ఆ నాడు ఈయన బీజేపీ పార్టీకి 3000 లోపు ఓట్లు వచ్చాయంటే అర్థం అవుతుంది వీరి యొక్క రాజకీయ నీతి, అంతే కాదు వీరు మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన మెడికల్ స్కామ్ పెద్ద అవినీతి పుట్టకు నిదర్శనం, వీరు దోచుకున్న దాచుకున్న డబ్బులతో మా అమాయకపు నాయకులకు, కార్యకర్తలకు డబ్బులు ఎర చూపి వారిని లొంగ తీసుకోవటం వీరి కున్న అధికార దాహం, మదపు కదా? అని కైకలూరు వైస్సార్సీపీ శాసన అభ్యర్థి దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు.కైకలూరు శాసన సభ అభ్యర్థి దూలం నాగేశ్వరరావు శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఈ రోజు ఉదయం మండవల్లి లో నూతన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవమునకు ముఖ్య అతిధిలుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్లు చేబోయిన వీరాజు, కొల్లాటి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్ మెండా జాన్సీ, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జీవిత సత్యాలు- ఆణిముత్యాలు




నవనీతము మనసులు
చేయరాదు గాయము
విలువైనవి పలుకులు
తప్పరాదు న్యాయము
బహు గొప్పది స్నేహము
పూనరాదు ద్రోహము
చితి మంటలు గర్వము
చూపరాదు అనిశము
అగ్ని వంటి ద్వేషము
చేయు బ్రతుకు ధ్వంసము
దూరమున్న క్షేమము
దొరుకుతుంది శాంతము
శ్రేష్టమైన జ్ఞానము
కలిగియున్న లాభము
చేసుకోకు దూరము
బ్రతుకు అగును ఘోరము
ప్రతిరోజూ ధ్యానము
చేస్తేనే భాగ్యము
హృదయాల్లో నెమ్మది
పంచును ఆరోగ్యము
కన్నవారి ప్రేమలు
వెలుగుతున్న ప్రమిదలు
గుబాళించు పూవులు
అభివృద్ధికి త్రోవలు

**-గద్వాల సోమన్న**
9966414580

# యశోద హాస్పిటల్ లో విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స



**జగ్గయ్యపేట ఏప్రిల్ 18 (వార్తప్రభ)** పట్టణంలోని వెంకట సన్నీ హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ డాక్టర్ ఎస్ శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన వ్యక్తికి అరుదైన శస్త్ర చికిత్స చేసి విజయవంతమైనందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన సిహెచ్ రామయ్య 45 మార్చి 30వ తేదీన జ్వరంతోపాటు తీవ్రమైన వెన్ను మరియు ఏపీ గ్యాస్టిక్ నొప్పితో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో చేరారు. అతనికి పలు రకాల పరీక్షలు చేసిన తర్వాత హృదయం నుండి శరీరానికి రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళం పగిలిపోయి దాదాపు రెండు లీటర్ల రక్తం ఊపిరితిత్తులకు చేరిందని. అందువల్ల అతనికి అరుదైన బృహద్ధమని విచ్ఛేయదన ప్రక్రియ (అర్టిక్ డిస్సెక్షన్ ప్రొసీజర్ ) అవసరమని డాక్టర్ ఎస్ శ్రీకాంత్ గుర్తించారు. మార్చి 30, 2024 నిర్వహించిన ఈ ప్రక్రియలో సాధారణ అనస్థీషియా, సమగ్ర థొరాశిక్ ఎండోవాస్కులర్ అయోర్టిక్ అన్యూరిజ్మల్ రిపేర్ జరిగింది. కుడి రేడియల్ ధమనిని యాక్సస్ చేసి తద్వారా ఎడమ గజ్జ కోత చేయడం వలన ప్రభావిత ప్రాంతం బహిర్గతం చేయబడి నావిగేట్ చేయబడింది. ఆధునాతన సాంకేతికతను మరియు పరికరాలను ఉపయోగించి, వైద్య బృందం మెడ్ ట్రానిక్ వాలియంట్ థొరాసిక్ స్టెంట్ గ్రాఫ్ట్ ను విజయవంతంగా పూర్తి చేసి పేషెంట్ కు మెరుగైన పలితాలను అందజేసింది. రామయ్య హాస్పిటల్ లో ఉన్న సమయంలో అనుభవ%శీ%తులైన వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఐవి ద్రవాలు, యాంటిబయాటిక్స్, అనాల్జెసిక్స్ మరియు ఇతర సహాయక చికిత్సలతో ప్రత్యేక సంరక్షణ అందించడం జరిగింది. రామయ్య కి చికిత్స జరిగిన తరువాత త్వరగా కోలుకోవడానికి సూచించిన మందులతో కూడిన సమగ్ర పోస్ట్ ఆపరేటివ్ కేర్ ప్లాన్ ను అందించి ఆ తదుపరి. డిశ్చార్జ్ చేయడం జరిగింది.డా. శ్రీకాంత్ రాజు (సీనియర్ కన్సల్టెంట్ వాస్కుటర్ ఎండోవాస్కులర్ సర్జన్, ఫుట్ కేర్ స్పెషలిస్ట్) విజయమైన ప్రక్రియ పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేస్తూ. రామయ్య చికిత్స విషయంలో మేము సానుకూల ఫలితాన్ని సాదించినందుకు చాలా సంతోషిస్తున్నాము అన్నారు. మా వైద్య బృందం యొక్క కృషి మరియు పోస్ట్ ఆపరేటివ్ వర్ ప్లాన్ పై పేషెంట్ యొక్క నిబద్ధత విజయవంతమైన రికవరిని నిర్ధారించడంలో కీలకపాత్ర పోషించాయి అన్నారు. అసాధారణమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో యశోద హాస్పిటల్ నిబద్ధతను నొక్కి చెబుతూ, రామయ్య సంరక్షణ లో పాలుపంచుకున్న వైద్య బృందానికి మరియు హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని డా శ్రీకాంత్ వివరించారు.

# తెలుగుదేశం పార్టీలోకి కొమ్మి సోదరులు చేరిక

## చేజెర్ల మండలం నుండి వైఎస్ఆర్సీపీ నుంచి టిడిపి లోకి భారీ చేరికలు



**చేజెర్ల ఏప్రిల్ 18 (వార్తాప్రభ)** నెల్లూరులోని మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు నివాసంలో వారి తమ్ముళ్లు కొమ్మి రమేష్ నాయుడు కొమ్మి సిద్దుల నాయుడు కొమ్మి ప్రసాద్ నాయుడు మరియు కొమ్మి వెంకటేశ్వర్లు నాయుడు వైఎస్ఆర్సీపీని వీడి నేడు తెలుగుదేశం పార్టీ లో చేరారు.వీరి అందరితో పాటు చేజెర్ల మండలానికి చెందిన అన్ని గ్రామాల నుంచి సర్పంచ్ లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు నేడు టిడిపి లో చేరారు.వీరందరికీ తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ ఆత్మకూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి తాళ్లూరి గిరి నాయుడు కొమ్మి లక్ష్మయ్య నాయుడు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రూప్ కుమార్ యాదవ్ మరియు ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం గురువారం సాయంత్రం పురవీధుల్లో వైభవంగా జరిగింది. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న దివ్య రథంపై శ్రీ సీతారాములవారు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య నగరంలో రథంపై ఊరేగారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దివ్య రథం పై ఊరేగుతున్న శ్రీ సీతారాములను కనులారా వీక్షించి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, కమిటీ మాజీ అధ్యక్షులు పోతిన బేసికంతేశ్వరుడు, అడ్డురి శ్రీరామ్, భోగవల్లి శ్రీధర్,మజ్జి శ్రీనివాసరావు, తదితర కమిటీ సభ్యులు రథోత్సవం ను పర్యవేక్షించారు. రథోత్సవంను కనులారా చూసేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు కమిటీ వారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందజేశారు. కళ్యాణోత్సవంలో దుక్క మురళీధర్, వెంకటి దంపతులచే కళ్యాణోత్సవం తలంబ్రాలు అందించారు. శ్రీరామనవమి మహోత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు అన్న ప్రసాద వితరణ ,అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి పవళింపు సేవ జరగనుందనీ దేవస్థానం కమిటీ వారు తెలియజేశారు.



# కేశినేని నాని కి వెలంపల్లి శ్రీనివాసరావు కి గుమ్మడి కాయతో దిష్టి తీసి, నుదుటి కుంకుమ బొట్టు తో

■ మహిళలు స్వాగతా లు పలుగ్గా సాగిన ఎన్నికల ప్రచారం ■ 63వ డివిజన్ లో ఓట్లు అభ్యర్థించిన వెలంపల్లి,కేశినేని ■ దేవాలయాలని కూల్చి వేసిన దుర్మార్గుడు చంద్రబాబు ■ శ్రీరామనవమి రోజు దుర్మార్గపు రాజకీయాలు చేసింది చంద్రబాబు ■ సీఎం జగన్ బస్సు యాత్ర సక్సెస్ అయిందని బోండా ఉమా ఓర్వలేకపోతున్నాడు ■ పోలీసు వ్యవస్థ దర్యాప్తు చేస్తుంటే బోండా ఉమ ఎందుకు పారిపోతున్నాడు ■ రాష్ట్రంలోని చేతులన్నీ బొండా ఉమా వైపే చూపెడుతున్నాయి ■ తప్పు చేశాడు కాబట్టే మారువేషంలో తిరుగుతున్నాడు ■ ధ్వజమెత్తిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ■ కామాంధుడు, కీచకుడు, కాలకేయుడు బోండా ఉమా ■ బోండా ఉమాకి దాడి చేయించిన విషయం తెలుసు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏబీఎన్ ఛానల్ లో బోండా ఉమా క్లియర్గా చెప్పాడు దాడి చేసామని ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు,ఎంపీ అభ్యర్థి కేశినేని నాని,గురువారం నియోజకవర్గంలో స్థానిక 63వ డివిజన్ రాధా నగర్ నగర్ తదితర ప్రాంతాలలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ,గణేష్ మరియు తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్ధిని వివరిస్తూ కరపత్రం అందచేసి ప్రజలతో మాట్లాడుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడితూ డివిజన్ పర్యటనలో భాగంగా 63వ డివిజన్ పరిధిలో పర్యటించడం జరిగిందన్నారు.వైస్సార్సీపీ హయాంలో డివిజన్ అభివృద్ధి జరిగిందన్నారు.అందరికి అన్ని సంక్షేమ పథకాలు అందయాన్నారు.దేవాలయాలని కూల్చి వేసిన దుర్మార్గుడు చంద్రబాబు అని అన్నారు.రామతీర్థం,అంతర్వేది పూర్వవైపు తెచ్చింది సీఎం జగనే అని తెలిపారు.చంద్రబాబు బూట్లు వేసుకొని పూజ చేసే వ్యక్తి అని అన్నారు.70 కోట్ల ప్రభుత్వ నిధులతో బెజవాడ ఇంద్రకీలాద్రి దేవాలయాని అభివృద్ధి చేస్తుంది సీఎం జగన్ అనిఅన్నారు.శ్రీరామనవమి రోజు దుర్మార్గపు రాజకీయాలు చేసింది చంద్రబాబు అని దుయ్యబట్టారు.సీఎం జగన్ పై దాడిపట్ల చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు.బోండా ఉమా మాటల్లోనే అర్థమవుతుంది సీఎం జగన్ పై దాడి చేసింది ఎవరో అని అన్నారు.బోండా ఉమ కి బుద్ధి జ్ఞానం లేదన్నారు.ఎవరైనా కంటిమీద దాడి చేయించుకుంటారా అని ప్రశ్నించారు.బోండా ఉమా ఓడిపోతారని తెలుసన్నారు.భూ కబ్జాలు,రౌడీయిజం,చేస్తారని ప్రజలందరికీ తెలుసన్నారు.సీఎం జగన్ బస్సు యాత్ర సక్సెస్ అవ్వడాన్ని చూసి బోండా ఉమా ఓర్వలేక పోతున్నాడన్నారు.పోలీసు వ్యవస్థ దర్యాప్తు చేస్తుంటె బోండా ఉమ ఎందుకు పారిపోతున్నాడన్నారు.తప్పు నువ్వు చేసాడు కాబట్టే భయపడుతున్నాడన్నారు.రాష్ట్రంలోని చేతులన్నీ బొండా ఉమా వైపే చూపెడుతున్నాయన్నారు.బొండా ఉమా టీ షర్టు వేసుకుని మారువేషంలో తిరుగుతున్నాడన్నారు.తప్పు చేశాడు కాబట్టే మారువేషంలో తిరుగుతున్నాడన్నారు.సీఎం జగన్ పై రాయి దాడి జరిగింది అని ఆయనే చెప్తున్నాడన్నారు.ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ బొండా ఉమా వారిద్దరు కుమారులు రౌడీయిజం, గుండాయిజానికి పాల్పడుతున్నారన్నారు.బోండా ఉమ బుడమేరును ఆక్రమించి భూకబ్జాలు చేశాడన్నారు.కామాంధుడు,కీచకుడు,కాలకేయుడు బోండా ఉమ అని దుయ్యబట్టారు.సీఎం జగన్ తలకు వెలంపల్లి శ్రీనివాస్ కన్నుకు దాడికి పాల్పడటం దారుణమైన విషయం అని అన్నారు.బోండా ఉమాకి దాడి చేయించిన విషయం తెలుసన్నారు.చంద్రబాబుకు అత్యంత ప్రీతిపాత్రుడు బోండా ఉమ అని అన్నారు.నిన్న బోండా ఉమ మా వాళ్లే కొట్టారు అన్న క్యాంటీన్ తీసేసిందుకాకని అనలేదా అని ప్రశ్నించారు.బోండా ఉమా రెండు రకాలుగా స్టేట్మెంట్ ఇచ్చాడన్నారు.ఏబీఎన్ ఛానల్ లో బోండా ఉమా క్లియర్గా చెప్పాడు దాడి చేసామని అని అన్నారు.చంద్రబాబు 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకోవడం తప్ప దేనికి పనికిరాదన్నారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎమ్మెల్యేకు పని చేసే సామర్థ్యం లేదు ఎన్డీఏ అభ్యర్థి కామినేని శ్రీనివాస్.

## ఏదైనా ప్రభుత్వం పని అడిగితే మీరు నాకు ఓట్లు వేయలేదు అంటాడు, కామినేని



**ముదినేపల్లి ఏప్రిల్ 18 (వార్తా ప్రభ)** ఈ రోజు కైకలూరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఎన్నికలలో ప్రచారం లో భాగంగా ముదినేపల్లి మండలం, పొద్దువక దేవపూడి గ్రామాలలో ప్రచారం నిర్వహించరు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడతూ, ఒక్క ఛాన్స్ అంటూ అడిగి మన రాష్ట్రని సర్వనాశనం చేసి అప్పుల ఊబిలో కురుకుపోయేలా చేశాడు ఈ జగన్ పోలవరం లేదు,రాజధాని లేదు, మన పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కూడా లేవు,ఈ ప్రభుత్వంలో ఇకపోతే మన నియోజకవర్గం లో ఎమ్మెల్యే పనిచేసే సామర్థ్యం లేక ఎవరన్నా ఏదన్నా ప్రభుత్వ పని అడిగితే మీరు నాకు ఓటు వేయలేదు అంటాడు దోచుకోవడం దాచుకోవడం ఆస్తులు పెంచుకోవడం తప్ప ఇంకా ఏమి చేయలేదు కుటుంబ పాలన లో శాండు ల్యాండ్ మాఫియా పోలీస్ స్టేషన్ లో పెట్టి కొట్టడం రౌడీయిజం సెటిల్మెంట్ ఇలాంటివి చేస్తారు గతంలో నేను చెరువుల తవ్వడానికిఅందరికీ పరిమిషన్ ఇచ్చాను కానీ ఇప్పుడు చెరువులు తవ్వాలంటే ఇక్కడ నాయకుడికి డబ్బులు కట్టాలి. రాబోయే రోజుల్లో ఎవరు భయపడవలసిన పనిలేదు నేను ఇక్కడే ఉంటాను.మీ అందరికి అందుబాటులో ఉంటాను. అని అన్నారు. మనం అధికారం లోకి వచ్చిన వెంటనే కేంద్రం నుంచి అత్యధిక నిధులు తీసుకొచ్చి ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం కల్పిస్తానని అని అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో సంక్షేమ పథకాలు: వైసిపి నాయకులు



**పొదలకూరు ఏప్రిల్ 18 (వార్తాప్రభ)** జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ సస్యశ్యామలంగా ఉన్నారని పొదలకూరు మండల వైసీపీ నాయకులు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పొదలకూరు పట్టణానికి చెందిన వైసిపి నాయకులు స్థానిక నరసారెడ్డి కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరి ప్రచారానికి విశేష స్పందన లభించింది. పొదలకూరు పట్టణంలోని నర్సారెడ్డి కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు సంక్షేమ పథకాలతో ఎంతో మంది ఆర్థికంగా బలపడ్డారని తెలిపారు. అందరూ కలసికట్టుగా మరోసారి సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలి పించుకోవాలని కోరారు.అలాగే సర్వేపల్లి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా సీఎం జగన్మో హన్ రెడ్డి ఆశీస్సులతో మూడో సారి పోటీ చేస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.సర్వేపల్లిలో ముచ్చటగా మూడో సారి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించి వైఎస్ఆర్ సీపీకి పట్టం కట్టాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో సోమిరెడ్డి మెజారిటీతో గెలుస్తున్నారు- సోమిరెడ్డి శృతి రెడ్డి



**పొదలకూరు ఏప్రిల్ 18 (వార్తాప్రభ)** సర్వేపల్లి లో అత్యధిక మెజారిటీతో తన మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈసారి ఎన్నికల్లో గెలుస్తున్నారని అందులో ఎటువంటి డౌటే లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి అన్నారు. మండలంలోని తాటిపర్తి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీల్లో సోమిరెడ్డి శృతి రెడ్డి టిడిపి తరఫున గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ మామ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లలో రాష్ట్రం, సర్వేపల్లి నియోజకవర్గం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు ,అభివృద్ధిని అందించగలిగే సామర్థ్యం కలిగిన ప్రభుత్వం టిడిపి జనసేన బిజెపి కూటమేనని ఆమె తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిరెడ్డి హనుమారెడ్డి, సుబ్బిరామిరెడ్డి, యాదవ్, సుజిత్ రెడ్డి,తాళ్లపల్లి.తిరుపాల్ రెడ్డి,కడియాల లక్ష్మీ,సుజిత్ రెడ్డి, వంశీ రెడ్డి మండల మహిళా అధ్యక్షులు ఆదాల.సుగుణమ్మ, అరుణమ్మ,,పల్లారపు.కృష్ణ,కోటా విజయ్ రెడ్డి, కార్యకర్తలు, యూత్,అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా గెలిపించండి

## టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి



**అనుమ సముద్రంపేట ఏప్రిల్ 18 (వార్తాప్రభ)** తను ఆత్మకూరు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 3600 కోట్ల రూపాయల తో వివిధఅభివృద్ధి పనులు చేసి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని రాబోయే 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రామనారాయణ రెడ్డి కోరారు గురువారం ఏఎస్ పేట మండలంలోని కొండమీద కొండూరు కుప్పూరుపాడు పొనుగోడు చౌట భీమవరం గ్రామాల్లో ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి క్రేన్ల సహాయంతో భారీ గజమాలను వేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆత్మకూరుటిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలన ను అంతమొందించాలని ప్రజలను కోరారు వైయస్సార్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా 16 మాసాలు జైలుకెళ్ళి బయటికి వచ్చి విషపూరిత మద్యాన్ని తయారుచేసే కంపెనీలు పెట్టి డబ్బులు దోచుకునే వ్యక్తి ఒకరని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న వ్యక్తి రోడ్లు వేయకుండానే ప్రజాధనాన్ని దోచుకుని టోల్ వసూలు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసులు సైతం పెట్టించుకున్న వ్యక్తి ఒకరని ఎద్దేవా చేశారు టిడిపి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఅన్ని ప్రాంతాల్లోని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాల మంచి కోరే వ్యక్తి అని తెలిపారు తాను ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు తనను గెలిపించుకుంటే ఒక సేవకుడిగా పని చేస్తానని ఒక అవకాశం కల్పించాలని ప్రజలు ఆశీర్వదించాలనికోరారు సోమశిల ఉత్తర కాలువ ను పొడిగించి అనేక గ్రామాలకు జలాలను అందించడం జరిగిందని తెలిపారు సిబివరం గ్రామంలో సోమశిల జలాలు కాలువల ద్వారా వెళ్తున్న ఉపయోగం లేదని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రైతులకు సాగునీరు అందిస్తానని తెలిపారు అలాగే గ్రామంలోకి రోడ్లు మినరల్ వాటర్ ప్లాంట్లను బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని రజకులు దోబీ ఘాట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు అలాగే కుప్పురుపాడు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏఎస్ పేట మండలానికి వెళ్లే రోడ్డు గ్రామస్తులు కోరారు గెలిచిన వెంటనే మినరల్ వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు పొనుగోడు గ్రామంలో డ్రైనేజీ కాలువలు రైతుల సౌకర్యార్థం పండించిన పంటను తీసుకువెళ్లేందుకు వీలుగా పొనుగోడు నుండి నెల్లూరు పాలెం వరకు పొలాల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు తను ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్ల క్రితం చేసిన పనులు తప్ప మరి ఏమీ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు పదేళ్లపాటు ఒకే కుటుంబంలో ఎమ్మెల్యేగా ఉన్న అధికారంలో ఉండి కూడా ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని పేర్కొన్నారు అలాగే వైసిపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా వాలంటీర్లను దినసరి కూలీ కన్నా హీనంగా వాడుకుని అవసరం తీరాక రాజీనామాలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు వాలంటీర్లు రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు రాబోయేది టిడిపి ప్రభుత్వం మని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే వాలంటీర్లకు పదివేల రూపాయలు జీతంతో పాటు ఉద్యోగ అవకాశాల్లో తొలి ప్రాధాన్యత కల్పిస్తామని ఈ 28 రోజులపాటు నిజాయితీగా వాలంటీర్లు పనులు చేసుకోవాలని తెలిపారు టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల ప్రణాళిక ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున ఒక్కరు ఉన్న ఇద్దరు ఉన్న ముగ్గురు ఉన్న అందజేయడం జరుగుతుం దన్నారు ప్రతి రైతుకి ఏటా 20 వేల రూపాయలు రైతు భరోసా ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు అందజేస్తామనితెలిపారు అలాగే ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు సౌకర్యం టిడిపి ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు అయితే వైసీపీ ప్రభుత్వం అమ్మబడి ద్వారా 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కేవలం కుటుంబంలో చదువుకునే ఒక్కరికి మాత్రమే 13 వేల రూపాయలు మాత్రమే ఇచ్చిమోసగించారని తెలిపారు అలాగే రైతు భరోసా లోను ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు.టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఒక్క అవకాశం కల్పించాలని సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటంరెడ్డి రవీంద్రా రెడ్డిఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు మండల నాయకులు నంది వివేకానందారెడ్డి కాటంరెడ్డి నరసింహారెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి డి హజరత్తయ్య ఏలూరి మాలాద్రి నాయుడు పైడి శ్రీనివాసులు కల్లూరు రవీంద్రారెడ్డి పొనుగోడు సర్పంచ్ పద్మయ్య నాయుడు చౌట భీమవరం సర్పంచ్ లక్ష్మీ నరసయ్య కుప్పూరుపాడు సర్పంచ్ కొమ్మి అనిత ఆ గ్రామ నాయకులు చంటి సురేష్ నాయుడు రాజయ్య మహేష్ వెంకటేశ్వర్లు నాయుడు కృష్ణయ్య నాయుడు ఎల్లారెడ్డి వీరస్వామి సుధాకర్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో టీడీపీ - వైసీపీ నేతల మధ్య ఘర్షణ



**కళ్యాణదుర్గం ఏప్రిల్ 18 (వార్తాప్రభ)** కళ్యాణదుర్గం పట్టణంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. గురువారం పట్టణంలోని ఎర్రనేల వీధిలో టీడీపీ, వైసీపీ నేతలు ఇరువురూ ప్రచార కార్యక్రమంలో ఎదురుపడగా ఘర్షణ చోటు చేసుకుంది. ప్రచార వాహనాలకు దారి వదలడం విషయంలో గొడవ జరిగినట్లుగా తెలుస్తోంది. గొడవలో ఇరు వర్గాల వారికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇరు వర్గాలను చెదరగొట్టారు.

# నామినేషన్ దాఖలు చేసిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయనాగేశ్వర రెడ్డి





**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బిబి జయ నాగేశ్వరరెడ్డి, నామినేషన్ దాఖలు చేశారు. వారితో పాటు పార్టీ శ్రేణులు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ జన నీరాజనం పలికారు. గురువారం పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం కూరగాయల మార్కెట్ సోమప్ప సర్కిల్ మీదుగా వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన ఎమ్మిగనూరు టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయ నాగేశ్వరరెడ్డి,చేశారు. కార్యక్రమంలో కర్నూల్ ఎంపి సంజీవకుమార్, రాష్ట్ర తెదేపా నాయకులు మాచాని సోమనాథ్, నందవరం మండలం అధ్యక్షులు గురు రాజారావు మండల క్లస్టర్ ఇంచార్జి కాశీం వలి గడ్డం నారాయణరెడ్డి వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

# గన్నవరంలో తిరిగి ప్రజా ప్రభుత్వం రాబోతుంది

● యార్లగడ్డకే గన్నవరం నియోజకవర్గ ప్రజల మద్దతు ● బొమ్ములూరు ఎన్నికల ప్రచారంలో వెల్లడించిన యార్లగడ్డ సతీష్





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామంలో గడపగడపకు ప్రజాగళం పేరుతో స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సతీష్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ప్రజల మద్దతుతో తిరిగి ప్రజా ప్రభుత్వం స్థాపిస్తామని, అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమానంగా నడిపించగల సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబునాయుడు తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావాలనీ, అలాగే సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎన్డీయే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావును గన్నవరంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పురి సాయి కళ్యాణి, గ్రామ అధ్యక్షులు వేగే కృష్ణారావు, గండేపూడి నితీష్ కుమార్, బొమ్ములురు గ్రామ సర్పంచ్ కాటూరి విజయ భాస్కర్, సింగవరపు సూర్యవతి, గ్రామ ప్రధాన కార్యదర్శి గొల్లపూడి ప్రసాదరావు, మాతంగి వెంకటేశ్వరరావు, కొల్లి చందు, గరికపాటి రమేష్ ఎర్రంశెట్టి బాబి, చింత శ్రీను దాసరి రాజేష్ చల్లా ప్రకాష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంకిపాడులో త్రయాణిక దీక్షతో అమ్మవారి కొలుపులు

**కంకిపాడు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో శ్రీ శీతల అమ్మవారి నూతన ప్రతిష్ట సందర్భంగా శ్రీ గంగానమ్మ తల్లి, శ్రీ మహాలక్ష్మమ్మ, శీతల అమ్మవార్లకు ఈనెల 19వ తేదీ శుక్రవారం నుంచి 21వ తేదీ ఆదివారం వరకు త్రయా ణిక దీక్షతో అమ్మ వారి కొలుపులు నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు కంకిపాడు గ్రామ యువత తెలిపారు. 19వ తేదీన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కి తొలి పూజ కార్యక్రమం నిర్వహి స్తారు. గ్రామస్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, పానకం,వడపప్పు ,చలిమిడి ,గాజులు, రవిగా సమర్పించవలసిందిగా తెలిపారు. 20వ తేదీన శీతల దేవి, గంగానమ్మ ,పోతురాజుల ఘటం కుండ గ్రామం మొత్తం తిరుగుతూ సంబరం నిర్వహిస్తారు. చద్ది నైవేద్యములు సమర్పించదలచిన వారు సమర్పించాల్సిందిగా తెలిపారు. తెల్లవారితే ఆదివారం బ్రహ్మ ముహూర్త లో గ్రామ నలుదుక్కుల గౌవిరిరాళ్ల ప్రతిష్ట కార్యక్రమం, ఉదయం 10 గంటలకు శీతల అమ్మవారి కుంభం కార్యక్రమంలో వేట బలి మొక్కుబడులు నిర్వహిస్తారు. గంగానమ్మ పూజలు నిర్వహించి గ్రామం మొత్తం వేడి నైవేద్యములు అమ్మవారికి సమర్పించవలసిందిగా తెలియచేశారు. శ్రీ శీతల అమ్మవారి అనగా బొడ్డు రాయి దగ్గర ఆ ఒక్కరోజు మాత్రమే ఎరుపు చూపించబడును తదుపరి ఇంకెప్పుడు చూపించే అవకాశం ఉండదని పేర్కొన్నారు.



# అభివృద్ధి కోసం కూటమికి ఓటు వేయండి



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ పెద్దగా ఆలోచించి పథకాలకు రూపకల్పన చేస్తారని కాకినాడ రూరల్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. కాకినాడ కార్పోరేషన్ పరిధిలోని 2వ డివిజన్ లో టీడీపి, జనసేన ,బిజెపి కూటమి ఉమ్మడి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు మద్దతుగా నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తమ శ్రేణులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కో-ఆర్డినేటర్,రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ...రానున్న ఎన్నికల్లో అభివృద్ధి కోసం ఓటు వేయాలని, టిడిపి అధికారంలోకి వస్తేనే యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. టిడిపి శ్రీకారం చుట్టిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రస్తుత పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందలేదని దుయ్యబట్టారు. అలాగే నాసిరకం మద్యం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి దక్కుతుందన్నారు. పింఛన్ల పంపిణీ పై వాలంటీర్లు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మన ప్రభుత్వంలో జూలై నెల పింఛన్ రూ.7వేలతో పాటు ప్రతినెల రూ.4వేలు అందజేస్తామన్నారు. 2014-19 లో జరిగిన అభివృద్ధి ,సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే 24 పార్లమెంట్ స్థానాలు ఎన్డీఏ కూటమి కైవసం చేసుకుంటుందని సర్వేలు వచ్చాయని మిగిలిన స్థానాలని కూడా గెలుచుకొని మొత్తం స్వీప్ చేస్తామన్నారు. నిన్నటి వరకు జగన్ పరదాలు కట్టుకుని తిరిగి ఇప్పుడు దోచుకున్న వేల కోట్లతో ప్రజలను కొనాలని చూస్తున్నాడన్నారు. ప్రజలు మరోసారి మోసపోయేందుకు సిద్దంగా లేరన్నారు. ఐక్యంగా ఉంటూ గెలుపే ధ్యేయంగా పనిచేసి పార్టీ ప్రకటించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, ఎక్కడ చూసినా టిడిపి,జనసేన, బిజెపి ప్రభంజనం బలంగా వీస్తుందన్నారు. నియోజక వర్గంలోని యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతూ టిడిపి,జనసేన పార్టీలలో చేరడం శుభ పరిణామం అని అన్నారు. కాకినాడ రూరల్ ఉమ్మడి కూటమి అభ్యర్థి పంతం నానాజీ 19వ తేదీ శుక్రవారం సర్పవరం కూడలి వద్ద నున్న తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నారని, ఈ కార్యక్రమానికి అశేష ప్రజానీకం వచ్చి ఆశీర్వదించాలని కోరారు. తొలుత వలసపాకల గ్రామంలో దివంగత నాయకులు పెరికల సూర్యచంద్ర తనయుడు గౌతమ్,గ్రామానికి చెందిన సుమారు 200 మంది యువత తెలుగుదేశం,జనసేన పార్టీ లో చేరగా వారికి కూటమి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం

● రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



**విజయవాడ, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 32వ డివిజన్ అయోధ్యనగర్, రామలింగేశ్వరపేట తదితర ప్రాంతాలలో గురువారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. డివిజన్ ఇంచార్జ్ గుండె సుందర్ పాల్, కోఆప్షన్ సభ్యురాలు గుండె శుభాషిణి, వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. మీ అందరి ప్రేమాభిమానాలతో గత ఐదేళ్లలో సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించిందని, ఏకంగా రూ.866.84 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దయాదాక్షిణ్యాల మీద సంక్షేమ పథకాలు అందేవని, కానీ నేడు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందన్నారు.

**మోడల్ ప్రాంతంగా అయోధ్యనగర్..** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని.. అయోధ్య నగర్ ప్రాంతమే ఇందుకు చక్కని ఉదాహరణ అని మల్లాది విష్ణు అన్నారు. గత ప్రభుత్వంలో 32వ డివిజన్లో ఎటు చూసినా సమస్యలే కనపడేవని.. ఈ ప్రభుత్వంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డివిజన్లో రూ. 10 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు హయాంలో చెరువులను తలపించిన లోటస్ ప్రాంతాన్ని.. రూ. 6 కోట్ల నిధులతో మోడల్ ప్రాంతంగా తీర్చిదద్దడం జరిగిందన్నారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి.. లోటస్ సెక్టార్ ను మరో జూబ్లిహిల్స్ గా తీర్చిదిద్దిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రూ. 40 లక్షలతో ఆర్చ్ రోడ్డును, రూ. 15.35 లక్షలతో శానిటరీ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నట్లు గుర్తుచేశారు. కనుక సీఎం జగన్ ప్రభుత్వానికి, చంద్రబాబు మోసకారి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని ప్రజలను కోరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురందేశ్వరిలకు విశ్వసనీయత అంటూ లేదని మల్లాది విష్ణు ఆరోపించారు. తెలుగుదేశం పేరు చెబితే జరిగిన మంచి ఒక్కటీ గుర్తుకు రాదని.. కనుకనే కూటమి నేతలందరూ కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ముప్పేట దాడి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికలలో ప్రతిపక్షాలు, పచ్చ మీడియా విష ప్రచారాలను తిప్పికొట్టాలని.. వైసీపీ అభ్యర్థులు కేశినేని నాని, వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఒగ్గు గవాస్కర్, పేరం త్రివేణిరెడ్డి, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ ఆస్తుల కేసు: సీబీఐ కోర్టులో మరోసారి విచారణ వాయిదా



**విజయవాడ, ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆస్తుల కేసుల విచారణ సుదీర్ఘకాలంగా జరుగుతుండడం తెలిసిందే. నేడు నాంపల్లి సీబీఐ కోర్టులో ఈ కేసుల విచారణ చేపట్టారు. జగన్, ఇతర నిందితుల డిశ్చార్జి పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై విచారణను సీబీఐ న్యాయస్థానం ఈ నెల 30కి వాయిదా వేసింది. మరోవైపు, జగన్ ఆస్తుల కేసులో ట్రయల్ నత్తనడకన నడుస్తుండడంపై సుప్రీంకోర్టు ఇప్పటికే సీబీఐని ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో విచారణలో జాప్యం చేయరాదని, సీఎం అన్న కారణంగానే విచారణ ఆలస్యమవుతోందన్న వాదనకు ఏం జవాబు చెబుతారని సీబీఐని నిలదీసింది. సీఎం అయితే వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఉంటుందా? అని అత్యున్నత న్యాయస్థానం ఇటీవల విచారణలో ప్రశ్నించింది.

# కోలాహలంగా జడ శ్రావణ్ కుమార్ నామినేషన్





**మంగళగిరి,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** జై భీమ్ రావు భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సీతానగరం నుండి మంగళగిరి వరకు సుమారు 100 కార్లు, 300 బైకులు, 50 ఆటోలతో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వమని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతి రహిత పాలన అందిస్తానని తెలిపారు. దళితులు,బడుగు, బలహీన వర్గాలు అంటే పడని లోకేష్ ఒక ఒకవైపు.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అభివృద్ధి కోసం పరితపించే జడ శ్రావణ్ ఒకవైపు అని అన్నారు. రాజకీయ అనుభవం లేని లావణ్య ఒకవైపు.. రాజ్యాంగం తెలిసిన జడ శ్రావణ్ ఒకవైపని ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ఈ ఎన్నికల్లో జై భీమ్ రావు భారత్ పార్టీని ఆశీర్వదించమని ఓట్లర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున జై భీమ్ రావు భారత్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు పాల్గొన్నారు.



# నేడు కాకినాడలో మేమంతా సిద్ధం..

●అచ్చంపేటలో ముఖ్యమంత్రి జగన్ భారీ బహిరంగ సభ..




**కాకినాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** వైఎస్సార్సీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్,జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర కాకినాడ చేరుకోనున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎస్.టీ రాజపురం రాత్రి బస నుంచి బయలుదేరుతారు. రంగంపేట, పెద్దాపురం బైపాస్, సామర్లకోట బైపాస్ మీదుగా ఉండూరు క్రాస్ చేరుకొని భోజన విరామం తీసుకుంటారు. అనంతరం ఉండూరు క్రాస్, కాకినాడ బైపాస్ మీదుగా సాయంత్రం 3:30 గంటలకు కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. సభ అనంతరం పిఠాపురం బైపాస్, గొల్లప్రోలు బైపాస్ , కత్తిపూడి బైపాస్ , తుని బైపాస్ , పాయకరావుపేట బైపాస్ మీదుగా గొడిచర్ల క్రాస్ రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు. కాకినాడలో బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

# 30 రోజుల పనికి జీతం 30 ఏళ్ల సర్వీస్ కి పెన్షన్ ఉద్యోగుల హక్కు

● ఒంగోలులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ● ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనల్లో ఐక్యవేదిక చైర్మన్ కామ్రేడ్ కేఆర్ సూర్యనారాయణ



**ఒంగోల్,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రంగా భవన్ నందు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్ లైక్ వేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ హాజరై క్రింది విషయాలపై చర్చించారు. సిపిఎస్- జిపిఎస్ రద్దు పాత పెన్షన్ అమలు పెన్షనర్ లుకుఎడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అమలు. 25వేల కోట్ల పైబడి ఉద్యోగులకు ఉన్న పెండింగ్ బకాయిలు , పిఆర్సి డి.ఏ ఏపీజీ ఎల్ఐ, బకాయిల చెల్లింపు పై స్పష్టమైన హామీ అనే అంశాలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 రోజులు కష్టపడి పనిచేసిన తరువాత ఒకటో తారీకు జీతం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే, 30 సంవత్సరాలు సర్వీస్ చేసిన తదనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ ఇవ్వడం ద్వారా ఉద్యోగులను చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది , పొందేహక్కు ఉద్యోగులదీ అని పాలకుల భిక్షకాదని తెలియజేశారు. రాష్ట్రంలో ఉద్యోగుల పక్షాన నిలవాల్సిన నాయకత్వం నిస్సత్తువతో ఉందని ఉద్యోగుల హక్కును సాధించడానికి ఉద్యోగులకు హక్కుగా రావాల్సిన అనేక ఆర్థిక ప్రయోజనాలను తెచ్చుకోవడానికి ఉద్యోగుల పక్షాన ఒక మొరిగే కుక్కలాగా ఉంటానని ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై ప్రతిక్షణం నిరంతరం ప్రభుత్వాలను ప్రశ్నిస్తూనే ఉంటానని తెలియజేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ద్వారా ఎదురైన సమస్యల పరిష్కరించడంలో కొంత అలసత్వం జరిగిందని ఆర్టీసీ ఉద్యోగులు కార్పొరేషన్కు చెందినవారా లేక ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారనీ పేర్కొన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను నియమిస్తూ సరైన సర్వీస్ నిబంధనలు ఏర్పరచకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రెండు సంవత్సరాలు అప్రెంటిస్ పీరియడ్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వకపోవడం ద్వారా ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు అని ,వీరికి నొషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాల్సి ఉందన్నారు అదే సమయంలో సర్వీస్ రెగ్యులరేషన్ కోసం 9 నుంచి 10 నెలలు ఆలస్యం అయినందున ఆ పది నెలల జీతాన్ని గ్రామ సవార్డు సచివాలయ ఉద్యోగులకు బకాయిలనుచెల్లించాల్సి ఉందన్నారు. ఐక్యవేదిక కో చైర్మన్ కరణం హరికృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు గత 30 సంవత్సరాలుగా ఎలాంటి సర్వీస్ నిబంధనలు లేకుండానే రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయని వీటిపై సరైన పరిష్కార మార్గాలను అన్వేషించడంలోనూ, సూచించడంలోనూ అటు ప్రభుత్వాలు ఇటు ఉపాధ్యాయ సంఘాలు విఫలమయ్యాయని ఉపాధ్యాయులకు పదోన్నతి అనేది ఒక హక్కుగా సుప్రీంకోర్టు సూచించిన విషయాన్ని గుర్తు చేస్తూ పదోన్నతిలో కలిగే ఇబ్బందులను తొలగించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులపై అనేక వత్తిడులు లు ఉన్నాయని ఉపాధ్యాయుడు పై పని భారం ఎక్కువైందని జీవో నంబర్ 117 ద్వారా అనేక ఉపాధ్యాయ పోస్టులు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యవేదిక సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు తలా తోకాలేని జిపిఎస్ విధానాన్ని తీసుకువచ్చి రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగులను నట్టేట ముంచారని ప్రభుత్వాలు ఏవైనా సిపిఎస్ ను గాని జిపిఎస్ ను గాని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని బలవంతంగా నెత్తిన రుద్దాలని ప్రయత్నం చేస్తే ఉద్యమిస్తామని అలాగే గత ఐదు సంవత్సరాలుగా సిపిఎస్ ఉద్యోగులకు రావలసిన డిఏ బకాయిలు నగదు రూపంలో చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తే తగనమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదే సందర్భంలో గత ఐదు సంవత్సరాల కాలంలో మరియు అంతకుముందు సిపిఎస్ ఉద్యమాల సమయంలో బనాయించిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోనకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బి .కేదారేశ్వర రావు గారు ఆర్టీసీ వీలైన సమస్యలు పరిష్కరించాలని ఇంతకుముందున్నట్లుగా అనారోగ్యంతో వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్లు ఎలాంటి పరిధిలేకుండా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ఐక్య వేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఓటు హక్కును వినియోగించుకోవాలని దీనికోసం ఏమైనా సమస్యలు ఉంటే ఐక్యవేదిక దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ఎన్నికల అధికారికి, అవసరమైతే కేంద్ర ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువచ్చి ప్రతి ఉపాధ్యాయ ,ఉద్యోగి ఓటు హక్కును వినియోగించుకోవటానికి ఉన్న ఆటంకులను తొలగించడానికి మన చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ కృషి చేస్తారని తెలిపారు.. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి పి వర కుమార్, ఏపీ సీపీఎస్ఈ ఏ పాండు రంగారావు, ఎన్ మోహన్ రావు, రాము, నర్సింగారావు, విజయ్ కుమార్, సురేష్, పి వి నారాయణ, కే శ్రీనివాసులు, నాగేశ్వరరావు, మాధవి, రమణారెడ్డి, రంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాను, మసూద్ అలీ తదితరులు పాల్గొన్నారు

# గుడివాడలో వైసీపీకు షాక్ మీదా షాక్

● ఆ పార్టీ కీలక నేతలు ఒక్కొక్కరు టీడీపీలో చేరిక.. ● గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో

● 19వవార్డు వైసిపి ఇన్చార్జ్ గణపతి సూర్జం, 100మంది వైసీపీ యువత టిడిపిలో చేరిక..



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గుడివాడలో వైసీపీకు షాక్ మీదా షాక్.. ఆ పార్టీ కీలక నేతలు ఒక్కొక్కరు టీడీపీలో చేరుతున్నారు.. గురువారం గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో 19వ వార్డు వైసీపీ ఇన్చార్జ్ గణపతి సూర్జం, 100మంది వైసీపీ యువత టీడీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలిసి వెనిగండ్ల రాము వైసీపీ నాయకులకు పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. పట్టణ వీధుల్లో భారీ ర్యాలీగా టీడీపీ కార్యాలయం (ప్రజా వేదిక)వద్దకు చేరుకుని వైసీపీ నాయకులు పార్టీలో చేరారు. గుడివాడకు ఏం చేశాడో చెప్పే ధైర్యం బూతుల నానికి ఉందా అని రాము సవాల్ విసిరారు. ఎన్ని నిధులు తెచ్చి మన ప్రాంతాన్ని ఎంత అభివృద్ధి చేశాడొ చెప్పలేము కానీ జూద క్రీడలు, గంజాయి విక్రయాలు, మట్టి మాఫియా, రియల్ మాఫియాలలో మన గుడివాడలో ఎంతో అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు. బూతులు తిడుతూ నోరేసుకొని పడిపోవడం కాదు, ప్రచారంలో తమ సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజల నిలదీతలపై దమ్ముంటే మాట్లాడాలని మండిపడ్డారు. ఏ వార్డుకు వెళ్లిన, ఏ గ్రామానికి వెళ్లిన నీటి కష్టాలు, రోడ్ల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తన షాడోకు గుడివాడ పాలన అప్పగించి, ఎమ్మెల్యే దోపిడీకే ప్రాధాన్యత ఇచ్చాడని విమర్శించారు. నీ వ్యవహార శైలిని అసహ్యించుకుంటున్న, అనేకమంది నాయకులు మాతో టచ్ లో ఉన్నారన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం మంచి వారందరూ టిడిపిలోకి వస్తున్నారన్నారు. ఎన్నికలలోపు వైసీపీ ఖాళీ అవుతుంది, ఇక ఎన్నికల తర్వాత కనిపించదన్నారు. గుడివాడ ప్రజలకు మాట ఇస్తున్నాను.. చంద్రబాబు సహకారం, కేంద్ర నిధులతో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. గణపతి సూర్య నారాయణ, గణపతి వెంకట రమణ, గణపతి శివ, కె.శివాజీ, కె.ప్రకాష్, డి.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, జి.సారధి, ఎం.రామబాబు, బి.ఆదినారాయణ, జి.వెంకటేష్, బి.వెంకటేష్, వి.అప్పారావు, వై.వీర రాజు, జి.చిన్నా, పురుషోత్తం రవి, అల్లాడ భాస్కర్, ఎం.రమణ, చి.చిన్న శేషు, కె.నరేష్, దేవ నాగరాజు తదితర వైసీపీ నాయకులు, యువకులు రాము సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు గోకవరపు సునీల్, ముళ్లపూడి రమేష్ చౌదరి, వసంతవాడ దుర్గారావు, పంచమర్తి శ్రీనివాస రావు, వల్లభనేని శ్రీను, గాజులపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఓటు వేస్తే మళ్లీ మోసపోతాం.. చరిత్ర చెబుతున్న సత్యం..

● 22రోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం.. 21, 22 వార్డుల్లో గడప గడపకు ఎమ్మెల్యే నాని ప్రచారం..

వెల్లువలా పాల్గొన్న ప్రజానీకం.. వీధి వీధినా పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు, ప్రజానీకం..





**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం 22వరోజుకు చేరుకుంది. 21, 22వ వార్డుల్లో గత పర్యటనలో మిగిలిన మందపాడు.. మందపాడు కాలనీ, ఆదర్శనగర్ పరిసర ఏరియాల్లో ఎమ్మెల్యే కొడాలి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత మందపాడు శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద వైఎస్ఆర్సీపీ శ్రేణులు.. ప్రజానీకం గజ మాలలతో ఎమ్మెల్యే నానికు ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డులోని శ్రీ కోదండ రామాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే నాని ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ శ్రేణులు.. వార్డు ప్రజలతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి.. ప్రజల మంచి కోసం సీఎం జగన్ చేసిన కార్యక్రమాలను వివరిస్తూ.. రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేస్తూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని.. పేదలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఎమ్మెల్యే నాని అభివర్ణించారు. ఎన్నికల్లో జగన్ పేదల పక్షమన్నారు.. రాబోయే ఐదేళ్లలో మీరు ఏ దారిలో నడవాలని ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. జగన్‌కు ఓటేస్తే ఈ మంచి అంతా కొనసాగుతుందని చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికీ ముగింపు పలుకుతారని కొడాలి నాని ఆరోపించారు. చంద్రబాబుకు ఓటు వేస్తే మళ్లీ మోసపోతాం అనేది చరిత్ర చెబుతున్న సత్యమన్నారు. అందుకే బాగా ఆలోచించి మంచి కోసం పాటు పడే వారికి ప్రజలు ఓటు వేయాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి ఎమ్మెల్యేగా నన్ను.. ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ ను గెలిపించాలని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. ఈఎన్నికల ప్రచారంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, సీనియర్ నాయకులు పాలేటి చంటి, దుక్కిపాటి శశి భూషణ్, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, జడ్పీటిసిలు గోళ్ళ రామకృష్ణ, కందుల దుర్గా కుమారి, ఎంపీపీలు పెయ్యల ఆదాం, గద్దె పుష్పరాణి, కొడాలి సురేష్, వైస్ ఎంపీపీలు బొట్టు నాగలక్ష్మి, పూడి సుధాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు ఆలీబేగ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, బీ.సీ. సెల్ అధ్యక్షుడు నైనవరపు శేషు బాబు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు డోక్కు రాంబాబు, యువత రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేండా చంద్రాపాల్, వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య, వికలాంగుల విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ దొండపాటి మధుకిరణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ నగుళ్ల సత్యనారాయణ, 21, 22వార్డుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుసు నరేంద్ర, గుమ్మడి నాగేంద్ర, తోట రాజేష్, అవుటుపల్లి నాగలక్ష్మి, మల్లవల్లి మూర్తి, వెలగలేటి శేఖర్, తుమ్మల గిరిధర్ గోపాల్.పసలాది శేఖర్ బాబు, కిలిమి వెంకటరెడ్డి, నీలాపు మోహన్ రెడ్డి, పాల గోపాలకృష్ణారెడ్డి వేలం వీరబాబు, తాచుపల్లి శివప్రసాద్ నాయుడు, ఆవుల శ్రీను, అడపా శ్రీకాంత్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది గోవిందరావు నామినేషన్..



**గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** రేపటి తన నామినేషన్ కి ఆహ్వానిస్తూ గుడివాడ కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది గోవిందరావు (రాజేష్) పార్టీ శ్రేణులను అభిమానులను ఆహ్వానించడం జరిగింది. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో మరియు రాష్ట్రంలో రాహుల్ గాంధీ షర్మిల నాయకత్వం బలపరచాలని మరియు కాంగ్రెస్‌కు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గుడివాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శిష్టాదత్తు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అభిమానులు మరియు కార్యకర్తలు వడ్డాది గోవిందరావు నామినేషన్ దిగ్విజయంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మరియు కాంగ్రెస్ పార్టీని బలపరచాలని హస్తం గుర్తుకు ఓటు వేయమని కోరారు. మహిళా కార్యదర్శి దగాని నిశ్చల మాట్లాడుతూ రాజకీయాలకు రాకముందే గోవిందరావు ఎన్నో సేవలు చేశారని కనుక ఆయన నాయకత్వాన్ని బలపరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటు గెలిపించాలని నామినేషన్ కి అందరూ రావాలని పిలుపునిచ్చారు.

# మీడియా సమాచార కేంద్రం ప్రారంభించిన ఎన్నికల అధికారి, కలెక్టరు జె.నివాస్



**కాకినాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలు ప్రక్రియలో భాగంగా గురువారం కాకినాడ కలెక్టరేట్ లో సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమాచార కేంద్రం, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జె.నివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులు మీడియా సర్టిఫికెట్ నిమిత్తం మీడియా సర్టిఫికేషన్, మోనటరింగ్ కమిటి (ఎంసీఎంసీ) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా ముందుగా ఎంసీఎంసీ కేంద్రంలో వివిధ ప్రచారాలకు అవసరమైన ప్రకటనలకు దరఖాస్తు చేసుకుంటే నిర్దేశిత వ్యవధిలో అనుమతులను జారీ చేస్తుందని ఆయన తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థుల ప్రతి ప్రకటనకు ముందస్తు ఎంసీఎంసీ అనుమతి తప్పనిసరన్నారు. అభ్యర్థి ప్రచారం చేసుకునేటప్పుడు కమిటీ ద్వారా అనుమతులు విధిగా తీసుకోవాలన్నారు. వివిధ మాధ్యమాలలో వచ్చే ప్రకటనలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. ప్రచార మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు అనుమతులు పరిశీలించి అనుమతులు లేనట్లయితే సంబంధిత అభ్యర్థులకు ఆర్వోల ద్వారా నోటీసులు జారీ చేయించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రసార మాధ్యమాల సహకారం ఎంతో అవసరమని అందు వల్ల మీడియా ప్రతినిధులకు ఎన్నికల సమాచారాన్ని సకాలంలో అందించడంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు సఫలీకృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని తెలిపారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా మీడియా సహకారంతో విజయవంతంగా ఎన్నికలు నిర్వ హించేందుకు చర్యలు తీసు కుంటున్నామని ఆయన తెలిపారు. మే 13న పోలింగ్ ముందు, పోలీలగ్ రోజున, పోలింగ్ తర్వాత దశలకు సంబంధించి ఎన్నికల సమాచారాన్ని, స్వీప్ కార్యక్రమాల సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటి కప్పుడు అందిస్తానున్నారు. ఈ నెల 18వ తేదీ నుండి 25 వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల పేర్లు మీడియా బుల్లెన్ జారీ చేస్తామన్నారు.. మే 13న జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకావాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా డి.తిప్పేనాయక్, ఎంసీఎంసీ మెంబర్లు కుడా వీసీ పి.కృష్ణమూర్తి, జేఎన్టీయు ప్రొ.జేవిఆర్ మూర్తి,ఎస్.శివ నారాయణ రెడ్డి, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎంసీఎంసీ కన్వీనర్ డి.నాగార్జున, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది ఏఈఐఈ సీ బాబురావు,డీఎల్ పీఆర్వో పి.రవి,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడులో స్వతంత్ర అభ్యర్థిగా తొలి నామినేషన్ వేసిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

● ప్యాకేజీ నాయకులు దూరమయ్యారు... అభిమానం ఉన్న కార్యకర్తలు దగ్గరయ్యారు: ముద్దరబోయిన వెంకటేశ్వరరావు

● స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేద్దాం... నాకంటే ఒక్క ఓటు నీకు వస్తుందా? పార్థసారథి కి సవాల్ విసిరిన ముద్దరబోయిన





**నూజివీడు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నూజివీడు నియోజకవర్గంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. నూజివీడు నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. హనుమాన్ జంక్షన్ రోడ్లోని తన పార్టీ కార్యాలయం నుండి అభిమానులు, మద్దతుదారులు తరలిరాగా, భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు తన పార్టీ కార్యాలయం వద్ద నుండి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు బయలుదేరి వెళ్ళారు. ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తో పాటు ఆయన సతీమణి ముద్దరబోయిన వెంకట రాధిక మరో సెట్ నామినేషన్ వేశారు. 2004 సంవత్సరంలో గన్నవరం నుండి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందానని, నేడు నూజివీడు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉండి తప్పనిసరిగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నూజివీడు ప్రజలు నన్ను ఆదరించి తప్ప కుండా గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూజివీడు నియోజ కవర్గంలో పలు సమస్యలు ఉన్నాయని, నన్ను గెలిపిస్తే తప్పకుండా నూజివీడు అభివృద్ధి చేస్తానని ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చారు. పది సంవత్సరాలు టిడిపిలో ఉండి కష్టపడి పని చేసినప్పటికీ అధిష్ఠానం టిక్కెట్టు కేటాయించ కపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో చేస్తున్నట్లు ఆయన చెప్పారు. తనకు ప్రజల ఆదరాభిమానాలు ఉన్నాయని, టిడిపిలో ఉన్న ప్యాకేజీ నాయకులని నమ్ముకుని రెండుసార్లు ఓటమి పాలయ్యానని, ప్రస్తుతం తన వద్ద ప్యాకేజీ నాయకులు లేరని, అభిమానంతో ఆదరించే కార్యకర్తలు మాత్రమే తన వెంట ఉన్నారని చెప్పారు. తనపై విమర్శలు చేస్తున్న పార్థసారథి, ఇతర టిడిపి నాయకులపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేద్దాం, నీకంటే ఒక్క ఓటు నాకు ఎక్కువ రాకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరాభి మానాలు ఉన్నాయని, గెలిచేది తానేనని, నూజివీడును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ముద్దరబోయిన వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

# నిడుమోలు నిమ్మకూరు పీహెచ్సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ



**పెడన,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి ఆకస్మికంగా జిల్లాలోని నిడుమోలు నిమ్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించినారు . నిడు మోలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న భవన నిర్మాణాన్ని పరిశీలించినారు. ఈ సందర్భంగా రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా ప్రజలు రోగనిర్ధారణ కొరకు వారి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న 63 రకాల వైద్య పరీక్షలను ఉపయోగించుకోవాల్సినదిగా కోరినారు. ముఖ్యంగా మధుమేహం రక్తపోటు మూత్ర పరీక్షలు చేయించుకొని వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి తగిన వైద్య సేవలను పొందవలసినదిగా కోరినారు. ప్రత్యేకంగా ఎకో మరియు ఈసీజీ పరీక్షల కొరకు నిర్దేశించబడిన ఆధునిక వైద్య పరికరాలను ఉపయోగించుకొని గుండె సమస్యలను ముందుగా గుర్తించి తగిన వైద్య సేవలు సలహాలు పొందవలసినదిగా ప్రజలకు తెలియజేసారు. ప్రజలందరూ కూడా వారికి సమీపంలో ఉన్న గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆయుష్మాన్ భారత్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మందిర్ కేంద్రాల ద్వారా అవసరమైన వైద్యారోగ్య సేవలను పొందవలసినదిగా కోరినారు .వైద్యారోగ్య సేవల వినియోగం కొరకు ప్రతి ఆరోగ్య కేంద్రం నందు కావలసిన 172 రకాల మందులు యాంటీబయటిక్స్ వ్యాధి నిరోధక టీకాలు పూర్తిస్థాయిలోఅందుబాటు లో ఉన్నట్లుగా తెలియజేసినారు. ఈ సందర్భంగా వైద్యులను సిబ్బందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అమలు చేస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష సమావేశమును నిర్వహించినారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రత మరియు నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేసినారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని వచ్చిన రోగులకు మంచినీటి వసతి ఏర్పాట్లు చేయవలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమంలో నిడుమోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఏ సాయికిరణ్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు. నిమ్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవిరాం సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించవలసిందిగా వైద్యాధికారులను సిబ్బందిని ఆదేశించినారు.

# వైభవంగా శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం





**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి వార్ల రథోత్సవం గురువారం సాయంత్రం పురవీధుల్లో వైభవంగా జరిగింది. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న దివ్య రథంపై శ్రీ సీతారాములవారు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య నగరంలో రథంపై ఊరేగారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దివ్య రథం పై ఊరేగుతున్న శ్రీ సీతారాములను కనులారా వీక్షించి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లాశ్రీనివాసరావు, కమిటీ మాజీ అధ్యక్షులు పోతిన బేసికంతేశ్వరుడు, అడ్డురి శ్రీరామ్, భోగవల్లి శ్రీధర్,మజ్జి శ్రీనివాసరావు, తదితర కమిటీ సభ్యులు రథోత్సవం ను పర్యవేక్షించారు. రథోత్సవంను కనులారా చూసేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు కమిటీ వారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందజేశారు. కళ్యాణోత్సవంలో దుక్క మురళీధర్, వెంకటి దంపతులచే కళ్యాణోత్సవం తలంబ్రాలు అందించారు. శ్రీరామనవమి మహోత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు అన్న ప్రసాద వితరణ ,అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి పవళింపు సేవ జరగనుందనీ దేవస్థానం కమిటీ వారు తెలియజేశారు.





గుడివాడ పట్టణ పరిధిలోని 8వ వార్డు సచివాలయానికి చెందిన పన్నెండు మంది వార్డు వాలంటీర్లు అలాగే 11వ వార్డుకు చెందిన వాలంటీర్లు కూడ స్వచ్ఛంధగా గురువారం సాయంత్రం రాజీనామా చేశారు. వారి రాజీనామాలు విడివిడిగా రాసి మున్సిపల్ ఆఫీస్ లోని అసెంబ్లీ మరియు పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు 2024 ఎలక్షన్ సెల్‌కు సంబంధించిన సిబ్బందికి అందజేస్తున్న దృశ్యం. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తూ ఎంతో సంతృప్తి చెందేవారమని, ఎన్నికల పేరుతో తమను దూరం పెట్టడం, విమర్శించడం ముఖ్యంగా ఒక వర్గం రాజకీయ నాయకుల వేధింపులు భాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

–గుడివాడ,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :

# టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ నామినేషన్ దాఖలు



**గన్నవరం,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కుటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ గురువారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. గన్నవరం నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారి గీతాంజలి శర్మకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు. వెంకట్రావ్ ను పరిమి అజయ్ కుమార్, కొల్లా ఆనంద్ లు ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. యార్లగడ్డకు డమ్మీ అభ్యర్థిగా వెంకట్రావ్ సతీమణి జ్ఞానేశ్వరి గురువారం ఉదయం నామినేషన్ వేశారు. ఆమె ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరంలో కుటమి నాయకులు కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గన్నవరంలో మెజార్టీ వైసీపీ శ్రేణులు, గన్నవరం అభివృద్ధిని కాంక్షించే తటస్తులు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారన్న నమ్మకాన్ని యార్లగడ్డ వ్యక్తం చేశారు. కాగా ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు కుటమి నాయకులు, కార్యకర్తలు భారీ జనసందోహం నడుమ మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం,జి.కొండూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గెలుపు కోసం ఆయన సతీమణి వసంత శిరీష స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం.

–జి.కొండూరు,ఏప్రిల్ 18 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188